


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 162 | కర్నూలు | బుధవారం జూలై 09 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## కీలకమైన ఖనిజాలను ఆయుధాలుగా వాడుకోవద్దు..

### బ్రిక్స్ ప్రసంగంలో మోదీ



రియో డి జనీరో: అత్యాధునిక సాంకేతిక పరికరాల తయారీలో కీలకమైన ఖనిజాలను ఏ దేశం స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోకుండా, ఇతరులపై ఆయుధాలుగా ఉపయోగించుకునే పరిస్థితి రాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఖనిజాల సరఫరా గొలుసులను ఏర్పాటు చేసుకునేందుకు సభ్యదేశాలు కలిసికట్టుగా కృషిచేయాలని బ్రెజిల్‌లోని రియో డి జనీరో నగరంలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని పిలుపునిచ్చారు. క్రిటికల్ మినరల్స్ రంగంలో చైనా అధిపత్యం పెరుగుతుండటాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.వచ్చే ఏడాది బ్రిక్స్ అధ్యక్ష స్థానంలో భారత్ మానవతా విధానాలకు కీలక ప్రాధాన్యమిస్తుందని మోదీ చెప్పారు. బ్రిక్స్‌ను.. బిల్డింగ్ రీసీలియన్స్ అండ్ ఇన్నొవేషన్ ఫర్ కొవాపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ అనే కొత్త రూపంలో పునర్నిర్వచించేందుకు తాము కృషి చేస్తామని చెప్పారు. జి–20 చైర్మన్‌షిప్ తీసుకున్నప్పుడు ఏవిధంగా ఎజెండాలో గ్లోబల్ సౌత్ అంశాలకు ప్రాధాన్యతనిచ్చామో బ్రిక్స్ సదస్సులోనూ దానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ప్రజలే కేంద్ర బిందువుగా మానవతా విధానాలకు తొలి ప్రాధా న్య మిస్తామని చెప్పా రు .కృత్రి మ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్)పై మోదీ మాట్లాడుతూ, మానవతా విలువలు, సామర్థ్యా ల పెంపునకు ఇదొక సాధనంగా ఇండియా నమ్ముతుందన్నారు. 'ఏఐ ఫర్ ఆల్' అనే మంత్రంతో ముందుకు వెళు_న్నామని, అనేక రంగాల్లో ఏఐని సమర్థవంతంగా భాం ౕత్ ఉప యోగిం చుకుంటోందని చెప్పా రు. వచ్చే ఏడాది భారత్ లో 'ఏఐ ఇంపాక్ట్' సదస్సును ౦.బ్రిక్స్ సందర్భంగా క్యూబా అధ్యక్షుడు మియోడియోజ్ కనెల్ బెర్ముడెజ్, మలేసియా ప్రధానమంత్రి అన్వర్ బిన్ ఇబ్రహీం, ఉరుగ్వే అధ్యక్షుడు యమందు ఓర్సి, బొలీవియా అధ్యక్షుడు లూయిస్ ఆల్బెర్టో ఆర్స్ కాటకోరాలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యారు.

## నిరక్షరాస్యతను విడనాడి అక్షరాస్యత వైపు అడుగులు వేయాలి.- కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: జూలై 8, (శ్రీ చక్ర)విద్యతోనే ఆత్మస్థైర్యం ఉంటుందని, నిరక్షరాస్యతను విడనాడి అక్షరాస్యత వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో 2025–26 సంవత్సరానికి "అక్షర ఆంధ్ర" అక్షరాస్యత కార్యక్రమం కన్వర్జెన్స్ సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్య లేని వారికి ఆత్మస్థైర్యం కొరవడుతుందని, ప్రతి ఒక్క నిరక్షరాస్యులు అక్షరాస్యత వైపు అడుగులు వేయాలన్నారు. ఎంతో చదువుకున్నవారే ఈరోజుల్లో మోసాలకు గురవుతున్నారని, అసలు నిరక్షరాస్యులుగా ఉంటే చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా షెడ్యూల్ కులాల్లో ఎక్కువ మంది చదువుకు దూరంగా ఉన్నారని, అందరిని సమయాప్తపరిచి విద్యను నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 100% వయోజన క్రియాత్మక అక్షరాస్యత సాధించడానికి ఈ విభాగం "అక్షర ఆంధ్ర" అనే ప్రత్యేక అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఏటా 25 లక్షల మంది అభ్యాసకులను కవర్ చేయడానికి వికేంద్రీకృత, భాగస్వామ్య మరియు సాంకేతికత ఆధారిత విధానాన్ని అవలంబిస్తుందని తెలిపారు. 15 – 59 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు, కార్మికులు మరియు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో సహా ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల విభాగం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కుల సర్వే–2023 ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లాలో 15 – 59 సంవత్సరాల వయస్సు గల 2,05,207 మందిని నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం 69,392 మంది నిరక్షరాస్యులు కవర్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత ఆర్థిక అక్షరాస్యత విద్యను అందించడం లబ్ధిదారులు రుణాలు తీసుకోవడం, పెట్టుబడి పెట్టడం ఒ పొదుపు చేయడం గురించి నిర్ణయాలు తీసుకోవడానికి మరియు వారి ఆర్థికాలను సమర్థవంతంగా నిర్వహించడానికి వీలు కల్పిస్తుందన్నారు. డిజిటల్ అక్షరాస్యత వ్యక్తులు మొబైల్ బ్యాంకింగ్, ఇ–వాలెట్లు మరియు ఆన్‌లైన్ చెల్లింపు వ్యవస్థలను ఉపయోగించుకోవడానికి, ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడానికి మరియు స్వయం సహాయక బృందాల సభ్యులకు సౌలభ్యాన్ని పెంచడానికి అధికారం ఇస్తుందన్నారు. క్రియాత్మక అక్షరాస్యత మహిళలకు అవసరమైన నైపుణ్యాలను అందిస్తుంది మరియు ఆర్థిక పత్రాలు, ఒప్పందాలు మరియు ఒప్పందాలను అర్థం చేసుకోవడానికి మరియు వడ్డీ రేట్లను అర్థం చేసుకోవడానికి కమ్యూనికేషన్ మరియు గ్రహణ సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది మరియు ఆర్థిక లావాదేవీలలో పారదర్శకతను కూడా నిర్ధారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని నిరక్షరాస్యులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ మెంబర్ కన్వీనర్ మరియు వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ప్రభాకర్ రావు, సభ్యులు డి ఆర్ డి ఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఓ ఎం.రామ్నాథ్ రెడ్డి, మెప్మా ఏవో హెప్సిబా, జిల్లా విద్యా ఏడి సత్యనారాయణ, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, ఐసిడిఎస్ ఈవో సిహెచ్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# జలాలే మన సంపద..

### సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం:ముఖ్యమంత్రి చంద్రబాబు




నంద్యాల జులై 08((శ్రీచక్ర) –'పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు. నిండిన ప్రాజెక్టును చూస్తే మనసు ఆహ్లాదంగా ఉంది.నా జీవితంలో ఈరోజు చాలా సంతోషకరమైన రోజు. జూలై నెలలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. నిండుకుండలా మారిన శ్రీశైలం ప్రాజెక్టును చూస్తుంటే మనసు ఆహ్లాదంగా ఉంది. నేను నీటి విలువ తెలసిన వాడిని కాబట్టే కృష్ణమ్మకు జల హారతి ఇచ్చా. భవిష్యత్తులో నీటి కొరత ఉండకుండా ఉండేందుకు కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభ పరిణామం. నీటితో రాయలసీమ జలాశయాలన్నీ కళకళ్లాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 215 టీఎంసీల నింపొచ్చు. రోజుకు 17 టీఎంసీల చొప్పున వరద నీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యామ్ కూడా నిండింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు. గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు 'భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంపద..జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నాం' అని అన్నారు.

# సంప్రదాయ వస్త్రాలతోనే సీఎం



నంద్యాల, జులై 08(శ్రీచక్ర) సీఎం చంద్రబాబు నాయు డు సంప్రదాయ పట్టు వస్త్రాలతో శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనం చేసుకున్నారు. అనంతరం నీలం సంజీవరెడ్డి శ్రీశైలం ప్రాజెక్టు వద్దకు మధ్యాహ్నం 2.10 గంటలకు చేరుకు న్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టుపై నడుచుకుంటూ వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులకు మంగళ వాయిద్యా లు, వేదమంత్రాలతో ఆలయ వేద పండితులు ఆహ్వానం పలికారు .శ్రీశై లం ప్రాజెక్టుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ అక్కడ ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన ను, రాయలసీమ ప్రాజె క్టుల స్కీమాటిక్ రేఖాచిత్రం మ్యాపును సీఎంతిలకించారు.ప్రాజెక్టుకు సంబం ధించినఅంశాలను అధికారులు ముఖ్య మంత్రి వర్యులకు వివరించారు. అనం తరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తకం గా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పిమ్మట కృష్ణమ్మకు జల హారతులు ఇచ్చి, రైతుల హర్షద్వానాల మధ్య కృష్ణమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ×అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు 6,7,8,11 నెంబర్ల రేడియల్ గేట్లను తెరచి నీటిని దిగువకు వదిలారు. పరవళ్ళు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తున్న కృష్ణమ్మ నదిని చూసి ముఖ్యమంత్రి పులకరించి పోయారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితోపాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫారూఖ్,ఎంపీబైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారిగణియా,జలవనరులశాఖ సీఈ ఎస్.కబీర్ భాష, ఇరిగేషన్ అధికారులు,నీటి సంఘాల ప్రతినిధులు,రైతులు,జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు..

### పవన్, లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్

అమరావతి:(శ్రీచక్ర) కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ (మంగళవారం) ఏపీ సచివాలయంలో మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకి ఒక అలవాటుగా మారిపోయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు పవన్ కల్యాణ్.ప్రసన్న మాటలకి సభ్యసమాజం సిగ్గుపడుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలని కించపరచడాన్ని ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని చెప్పారు. ప్రసన్న వ్యాఖ్యలు అందరికీ బాధ కలిగించాయని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించినా, అసభ్య వ్యాఖ్యలు చేసినా చట్టప్రకారం కఠినంగా చర్యలు ఉంటాయని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడూ వైసీపీ నేతలు నోటి దురుసుతో అసభ్యంగా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. నిండు శాసనసభలో కూడా అదేవిధంగా మాట్లాడటంతో వైసీపీ నేతలకి ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పారని గుర్తుచేశారు. అయినప్పటికీ నోటి దురుసు ఇంకా వదల్లేకపోతున్నారని ధ్వజమెత్తారు. మన సమాజం మరోసారి ఆ పార్టీకి తగిన విధంగా సమాధానం చెబుతుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.



**వైసీపీ నేతలకి మహిళలంటే ఇంత ద్వేషభావమా: మంత్రి నారా లోకేశ్** : వైసీపీ నాయకులకు మహిళలంటే ఇంత ద్వేషభావమా అని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఒనీనివబష్త్ర) ప్రశ్నించారు. పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదని.. మంచి నడవడిక కూడా ఉండాలని సూచించారు. మహిళలపై అభ్యంతరకర మాటలు మాట్లాడటానికి వైసీపీ నేతలకు కనీస ఇంగితజ్ఞానం కూడా లేదని ధ్వజమెత్తారు మంత్రి నారా లోకేష్.మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ ప్రసన్న కుమార్ రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం నేరం, దారుణమని హెచ్చరించారు. తల్లి, చెల్లిని తరిమేసిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడవారిపై అవాకులు, చెవాకులు పేలినా ఊరుకునేందుకు ఇది జగన్ జంగిల్ రాజ్ కాదని వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం తమదని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు.

# సంపాదకీయం

## బీజేపీ టార్గెట్ సౌత్

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సన్నద్ధమవుతున్నది. పార్టీ జాతీయ అధ్యక్షుని ఎన్నికకు ఇంకా సమ యం పట్టవచ్చు. ఆ ఎన్నికలో జరుగుతున్న జాప్యం అటుంచితే, ఇటీవలే ఆరు రాష్ట్రాలకు పార్టీ కొత్త అధ్యక్షులను నియమించింది. కనుక ఎన్నికల ప్రక్రియలో భాగంగా జేపీ నడ్డా వారసుని ఎంపిక కొద్ది వారా ల్లో ము గియవచ్చు. నిజానికి పొడిగించిన ఆయన పదవీకాలం కూడా ముగిసి నెలలైంది.పార్టీ నియమావళి ప్రకారం దేశంలోని సగం రాష్ట్రా ల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తయితే గానీ, జాతీయ అధ్యక్షుని ఎన్నికకు మార్గం సుగమం కాదు. ఇప్పుడు ఆరు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించుకోవడంతో ఇక జాతీయ అధ్యక్షుని ఎన్నిక ఒక్కటే మిగిలివుంది. రాష్ట్రాల చీఫ్‌లు నాయకులను ఎంపిక చేయడంలో వారికి సం స్థాగతంగా ఉన్న అనుభవాన్ని అధిష్ఠానం పరిగణలోకి తీసుకున్నట్టు స్పష్టమైంది.నడ్డాకు వారసుణ్ణి ఎంపిక చేయడంలో పార్టీకి, ఆర్‌ఎస్‌ఎస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడమే ఆలస్యానికి కారణమనే ఊహాగానాలు వినిపించాయి. సంఘ్ పరివార్‌తో ఏకాభిప్రాయం కుదిరిన వెంటనే జాతీయ కమల దళపతి పేరు ప్రకటించే అవకాశం ఉంది. బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీలకు కొద్ది నెలల్లో ఎన్నికలు జరుగనున్నాయి. కీలకమైన ఈ రాష్ట్రాల్లో బీజేపీకి విజయం అందించడం పార్టీ కొత్త అధ్యక్షుడికి సవాల్ కానున్నదిదక్షిణాన తమిళనాడు, తెలంగాణపై దృష్టి నిలిపిన బీజేపీ తన వ్యూ హాల అస్త్రాలను ఇప్పటికే బయటకు తీసింది. తమిళనాడులో అన్నాడీఎంకేతో పొత్తుపెట్టుకున్న బీజేపీ, కొత్త పార్టీతో ముందుకెళ్తున్న తమిళ పాపులర్ నటుడు విజయ్‌పై కన్నేసింది. అయితే, బీజేపీతోగానీ, డీఎంకేతో గానీ తమిళ వెట్రి కళగం (టీవీకే) పొత్తుపెట్టుకునే ప్రసక్తే లేదని, వచ్చే ఏడాది రాష్ట్ర అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల్లో తనే ముఖ్యమంత్రి అభ్యర్థినని విజయ్ ప్రకటించుకున్నారు.పార్టీ కార్యనిర్వాహక కమిటీ ఈమేరకు తీర్మానం కూడా ఆమోదించింది. ఈ పరిస్థితుల్లో అధికార డీఎంకేను ఎదుర్కోవడంలో అన్నా డీఎంకేతో కలిసి బీజేపీ ఎలాంటి వ్యూహం అనుసరిస్తుం దనేది చూడాలి. మరోవైపు, బలవంతంగానే అన్నా డీఎంకేను బీజేపీ పొ త్తుకు ఒప్పించిందన్న ఊహాగానాల మధ్య, ఇదీ నిజమేనన్న తీరులో పళనిస్వామి మాటలు వినిపిస్తున్నాయి. బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నా, సీట్ల పంపకం మొదలు ఏ విషయంలోనైనా అన్నాడీఎంకే పెద్దన్న పాత్రలో ఉంటుందని పళినిస్వామి చెపుతున్నారు.దక్షిణాది రాష్ట్రాల్లో, ముఖ్యంగా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకల్లో హిందీ భాష పట్ల వ్యక్తమవుతున్న వ్యతిరేకత తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం చూపనున్నది. ఈ పరిస్థితి దృష్టిలో పెట్టుకుని బీజేపీని పూర్తిగా తలెత్తుకోవడం అన్నాడీఎంకేకు ఇబ్బందిగా వుంది. తమిళనాడు అసెంబ్లీ సీట్ల పంపకం చెరి సగంగా ఉండాలని కేంద్ర మంత్రి అమిత్‌షా ఇప్పటికే పళనిస్వామికి ఖరాఖండికి చెప్పినట్టు వార్తలు వచ్చాయి. ఇక తెలంగాణలో గత అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలనే సాధించిన బీజేపీ, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు నాయకత్వంలో అధికార పీఠం చేజిక్కించుకునే వైపునకు కదులుతున్నది.రానున్న ఏడాది కాలంలో బిహార్, అస్సాం, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ఎన్నికలు జరుగనున్నాయి. వీటిలో మెజారిటీ రాష్ట్రాల్లో గెలవడం బీజేపీకి ఒక అగ్నిపరీక్ష లాంటిది. ముఖ్యంగా దక్షిణాదిన బీజేపీ విస్తరించడం అంత సులభం కాదుఅయితే కేవలం సంఘ్ అండదండలు ఉన్నంత మాత్రాన బీజేపీ విజయాలు సాధించగలుగుతుందా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. నిజానికి సంఘ్ బలంగా ఉండడం వేరు, బీజేపీ బలంగా ఉండడం వేరు అన్న విషయం రెండు సంస్థలకూ తెలియనిది కాదు సంఘ్ అత్యంత బలంగా ఉన్న కర్ణాటకను ఒకప్పుడు బీజేపీ దక్షిణాది ద్వారంగా ఆ పార్టీ నేతలు అభివర్ణించారు. కాని క్రమంగా ఆ ద్వారం మూసుకుపోతున్నట్లు కనపడుతోంది. దేశమంతటా హిందూత్వ ప్రయోగం విజయవంతం అవుతున్నట్లు కనపడుతున్నప్పటికీ కర్ణాటకలో మాత్రం ఈ ప్రయోగం లింగాయత్‌ల అదుపులో ఉన్నట్లు స్పష్టమవుతోంది. అక్కడ పార్టీలో ఉన్న అంతర్గత పోరాటాన్ని అధిష్ఠానం అరికట్టలేకపోతోంది. నేతలు ఒకరిపై మరొకరు మీడియాకెక్కుతున్నారు. యడ్యూరప్పను, ఆయన కుమారుడు విజయేంద్రను మచ్చిక చేసుకునేందుకు ఇటీవల బలమైన ఎమ్మెల్యేను బసనగౌడ పాటిల్ యత్నాల్‌ను పార్టీ నుంచే బహిష్కరించారు. బీజేపీకి కర్ణాటకలో భవిష్యత్ లేదని త్వరలో ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తానని యత్నాల్ ప్రకటించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను అప్రతిష్ఠపాలు చేసేందుకు ముడా కుంభకోణాన్ని లేవనెత్తి, ఈడీని ప్రయోగించినా బీజేపీ విజయవంతం కాలేకపోయింది. విచిత్రమేమంటే సంఘ్ హేమాహేమీలు దత్తాత్రేయ హోసబలె, సిఆర్ ముకుంద్, ప్రస్తుతం జాతీయ స్థాయిలో సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా ఉన్న సంతోష్, హెచ్‌వి శేషాద్రి, పద్మనాభాచార్య తదితరులు ఆ రాష్ట్రానికి చెందినవారే. ఒకప్పటి సర్ సంఘ్ చాలక్ సుదర్శన్ కూడా మైసూరుకు చెందినవారే. నిజానికి మహారాష్ట్ర తర్వాత అత్యధిక సంఖ్యలో అగ్రశ్రేణి సంఘ్ నేతలు కర్ణాటక నుంచే వచ్చారు. కాని అదే కర్ణాటకలో ఇప్పుడు బీజేపీ రాజకీయ భవిష్యత్తు డోలాయమాన పరిస్థితిలో ఉన్నది.

## మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు వర్క్ షాప్ కార్యక్రమము






కర్నూల్ లీగల్, జులై 8 (శ్రీ చక్ర ): జిల్లా కోర్టులోని న్యాయసేవ సదన్ లో మంగళవారం మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి.కబర్ధి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం హైకోర్టు జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించాలని తీర్మానించిందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ - 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్టులో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. మధ్యవర్తిత్వం శిక్షకులు అనుజ సక్సేన మరియు నీనాకరేలు న్యాయవాదులకు మరియు యన్.జి.ఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో కర్నూలు బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి, కర్నూలు, నంద్యాల జిల్లాల న్యాయవాదులు, యన్.జి.ఓలు పాల్గొన్నారు.

## జూలై 7 తేది నుండి జూలై 14 తేది వరకు పశుగ్రాస వారోత్సవాలు

**పశుగ్రాసం సాగు పాడి రైతులకు 75 శాతం రాయితీపై పశుగ్రాసం విత్తనాలు**

**జిల్లలో 2 వేల ఎకరాలు విస్తీర్ణములో బహువార్షిక పశుగ్రాసాలను జాతీయగ్రామీణ ఉపాది హామీ పధకం ద్వారా 100 శాతం రాయితీపై అభివృద్ధి స్వంత భూమి కలిగిన యస్.సి., యస్.టి కుటుంబాలు, చిన్న, సన్నకారు రైతులు 10 సెంట్ల నుండి 50 సెంట్ల విస్తీర్ణములో మేలుజాతి పశుగ్రాసాల సాగుకు లబ్ధి..**

**పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులలో పాడిరైతులు విరివిగా పాల్గొనాలి..**

**పశుగ్రాసం సాగుకు పాడిరైతులు మేలైన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి..**







భీమవరం: జూలై 8, ( శ్రీ చక్ర)పశుగణాభివృద్ధితో పాటు మేలు రకం పశుగ్రాసలసాగు ద్వారా అధిక పాల ఉత్పత్తి, పునరుత్పత్తి సామ ర్థ్యం పెంపుదలకు జూలై 07 నుండి 14 తేది వరకు నిర్వహించే పశుగ్రాసవారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.పశుగ్రాసం వారోత్సవాలు సందర్భంగా పశుగ్రాసం సాగు పాడి రైతులకు 75 శాతం రాయితీపై పశుగ్రాసం విత్తనాలను పశువైద్య శాలలు లేక రైతుసేవ కేంద్రాల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. పశు పోషకులకు మేపుఖర్చు (దాణ) తగ్గించేందుకు 100 శాతం రాయితీపై బహు వార్షిక పశుగ్రాసలను అభివృద్ధి చేసుకోవడానికి జాతీయ గ్రామీణ ఉపాది హామీ పధకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లలో 2 వేల ఎకరాలు విస్తీర్ణములో బహువార్షిక పశుగ్రాసాలను సాగుచేయ్యలని లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. స్వంత భూమి కలిగిన యస్.సి., యస్.టి కుటుంబాలు, చిన్న, సన్నకారు రైతులు 10 సెంట్ల నుండి 50 సెంట్ల విస్తీర్ణములో మేలుజాతి పశుగ్రాసాలైన సూపర్ నేపియర్, అనీ4,అనీ5 పెంచినట్లయితే 10 సెంట్లకు రూ.6,599/- 20 సెంట్లకు రూ. 13,195/- 30 సెంట్లకు రూ 19,795/- 40 సెంట్లకు రూ 26,394/- 50 సెంట్లకు రూ 32,992/-చొప్పున జాతీయ గ్రామీణ ఉపాది హామీ పధకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు.పశుగ్రాసవారోత్సవాల సందర్భంగా రేపు బుధవారం 9వ తేదీ ఉదయం 10.30 గంటలకు తాడేపల్లిగూడెం వెంకట రామన్నగూడెంలో నిర్వహించనున్న జిల్లా గేదల పరిశోదన కేంద్రం నందు మేలుజాతి పశుగ్రాసాల ప్రదర్శన, పాడిరైతులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్ శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొననున్నారు. ఈ అవగాహన సదస్సులో పాడి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ...

## జనవిజ్ఞాన వేదిక విస్తృత సాయి సమావేశం

### నూతన కార్యవర్గం ఎన్నికమండల అధ్యక్షులుగా క్రాంతి కుమార్



రామచంద్రపురం, జూలై 8 ( శ్రీ చక్ర)జనవిజ్ఞాన వేదిక రామచంద్రపురం రూరల్ విస్తృత సాయి సమావేశం మండల అధ్యక్షులుబి. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈమేరకు మంగళవారం దాక్షారామంలో భీమేశ్వర దంత వైద్యశాల ప్రాంగణంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పెరుగుతున్న సాంకేతికత - తగ్గుతున్న ఉపాధి అవకాశాలు" అనే ముఖ్యాంశంపై స్ఫూర్తిదాయకమైన సమగ్ర వ్యాసాన్ని ప్రదర్శించారు. అలాగే పర్యావరణ ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధమైన చర్యల అవసరాన్ని సూచించారు.ఈ సందర్భంగా మూఢనమ్మకాలు నిర్మూలన, సాంకేతికత ఆధారిత జీవన విధానాల ప్రసారం వంటి అంశాలపై అనేక వక్తలు విలువైన అభిప్రాయాలు వెలిబుచ్చారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పసుపులేటి మెహర్ సుజాత,గౌరవ సలహాదారు: సంగీతం రామకృష్ణ సత్యరామ్,ఆర్థిక కార్యదర్శి: సమయవంతుల సతీష్,సంయుక్త కార్యదర్శి: నాగేంద్రచెకుముకి కన్వీనర్లు: చేకుముకి రాజశేఖర్ (రూరల్), పేదపాటి నరసింహారావు (జిల్లా)టౌన్ అధ్యక్షుడు: ముమ్మిడి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి: గరగ ఈశ్వర్,సీనియర్ సభ్యులు: మాడ సత్యనారాయణ, వారనసి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.మండల నూతన కార్యవర్గం ఎన్నిక.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రామచంద్రపురం రూరల్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అనంతరం హీరోని ప్రకటించారు. మండల అధ్యక్షులుగా బి. క్రాంతి కుమార్,ప్రధాన కార్యదర్శిగా రెడ్డి కనక రాజశేఖర్,గౌరవాధ్యక్షుడుగా జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం,గౌరవ సలహాదారులుగా సంగీతం రామకృష్ణసత్యారామ్,మహిళా అధ్యక్షురాలుగా పసుపులేటి మెహర్ సుజాత,ఆర్థిక కార్యదర్శిగా సమయమంతుల సతీష్,సంయుక్త కార్యదర్శిగా నాగేంద్ర,ప్రచార కార్యదర్శిగా సమయమంతుల గణేష్,కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శిగా కుప్పాల రాజ,మహిళా ప్రధాన కార్యదర్శిగా కళాశ్రీ మౌనిక,సాంకేతిక సలహాదారులుగా కొనన ఉమాశంకర్,కార్యదర్శులుగా ఇంజరపు లక్ష్మి, కట్టా బుజ్జి,ఉపాధ్యక్షులుగా పలివెల ప్రసాద్, కె. ధనలక్ష్మి, తదితరులు లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జనవిజ్ఞాన వేదిక తరపున ధన్యవాదాలు తెలియజేసారు. మండలంలో ప్రజలకు శాస్త్రీయ దృక్పథాన్ని పరిచయం చేయడానికి, సాంకేతికతను ప్రజల జీవనశైలిలో అనుసంధానించేందుకు ఈ కొత్త కార్యవర్గం కృషి చేస్తుందని నిర్వాహకులు ఈసంధర్భంగా పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక ? ప్రజల శాస్త్రీయ చైతన్యం కోసం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు బి.క్రాంతి కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



మంత్రాలయం, జూలై 8,(శ్రీచక్ర : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా రాఘవేంద్ర కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడి గుండెల్లో చిరస్మరణీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండలాధ్యక్షులు భీంరెడ్డి , కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి , వైస్ ఎంపిపి పులకుక్క రాఘవేంద్ర , సర్పంచ్ భీమయ్య , ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ ,వైఎస్సార్ సీపీ నాయకులు వడ్డే నారాయణ , కురువ మల్లి కార్జున , జనార్దన్ రెడ్డి , వికేసి రఘు , శివ , బాస్కర్ , శాంతయ్య , బూదురు లక్ష్మినారాయణ , బంగారబాబు , పేగులు రాము, మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.


### మధ్యవర్తిత్వంపై న్యాయమూర్తులతో ముఖాముఖి..!



కర్నూల్ లీగల్, జులై 8 (శ్రీ చక్ర ): కర్నూలు జిల్లా కోర్టులో మంగళవారం కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వ రిసోర్స్ పర్సన్స్ అనుజ సక్సెన, నీనా కరేలతో న్యాయమూర్తులకు మధ్యవర్తిత్వంపై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యవర్తిత్వంపై చర్చించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లా న్యాయమూర్తులు పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి బి. లీల వెంకట శేషాద్రి పాల్గొన్నారు.

### జనసేన పార్టీకి రావలసిన న్యాయమైన వాటా రావాల్సిందే! - మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న

మంత్రాలయం, జూలై 8(శ్రీచక్ర) :ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యం మేరకు జనసేన పార్టీకి రావలసిన న్యాయమైన వాటా రావల్సిందేనని మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న అన్నారు. మంగళవారం ఎమ్మిగనూరులో మర్యాదపూర్వకంగా తిక్కారెడ్డిని కలిశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉంది కనుక జనసేన పార్టీకి రావలసిన వాట ప్రకారంగా నామినేటెడ్ పదవులు, రేషన్ డీలర్స్, బుక్ కీపర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేటీలు, సహకార బ్యాంకు చైర్మన్ లు, మెంబర్స్, దేవదాయ శాఖ చైర్మన్ లు, మెంబర్స్, ప్రతి దానిలోను జనసేన పార్టీ వాట ప్రకారంగా జనసేన పార్టీకి ఇవ్వవలెనని లక్ష్మన్న వినతి పత్రం సమర్పించారు. దీనికి తిక్కా రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ జనసేన లెటర్ ప్యాడ్ లను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి మీకు రావలసిన న్యాయమైన వాటా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.అనంతరం వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ ,మా జనసేన పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు మంత్రాలయం నియోజకవర్గం లో జనసేన పార్టీ ఫైవ్ మాన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనేక పర్యాయాలు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి తో ఫైవ్ మాన్ కమిటీ సమావేశమై చర్చించడం జరిగిందన్నారు. కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్కా రెడ్డి తో మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న చర్చలు గౌరవ మర్యాదలు ఇచ్చిపుచ్చుకునే ధోరణి లో సూద్భావ వాతావరణంలో ఏ పార్టీకి నష్టం జరగకుండా, ఎన్డీఏ కూటమి రాబోవు కాలంలో మరింత బలపడే దిశగా ఇద్దరు కలిసి మాట్లాడారు. దీనితో ఎన్డీఏ కూటమి మరింత బలపడుతుందని ఇద్దరు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో , జిల్లాలో , మంత్రాలయం నియోజకవర్గం లోని నాయకులు కానీ కార్యకర్తలు కానీ అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రతి కార్యకర్తకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ న్యాయం చేస్తారని వాల్మీకి బి లక్ష్మన్న జనసేన పార్టీ కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారు.



## పి 4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శకుల నమోదు ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**పేద వర్గాలను ఆదుకునేందుకు జిల్లాలోని స్థితి మంతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలి**

**ప్రభుత్వ ఉద్యోగులు కూడా మార్గదర్శకులుగా రిజిస్టర్ చేసుకొని బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవచ్చు**

**జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి.**



భీమవరం జులై 8( శ్రీచక్ర)మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పి 4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శకుల గుర్తింపు, బంగారు కుటుంబాల అనుసంధానం అంశంపై జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో వున్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్లు, సొసైటీలు, చారిటబుల్ ట్రస్టులు, ఉన్నత వర్గాల వారిని గుర్తించి వారిని కలిసి పి 4 కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వారికి తెలియజేసి మార్గదర్శకులుగా నమోదు అయ్యేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఏ విధంగా పేద వర్గాలకు సహాయపడవచ్చు వారికి అవగాహన కల్పించి సమాజ సేవలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. రెండు, మూడు రోజుల్లో మార్గదర్శకుల వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రతి మార్గదర్శి వారి స్థితిని బట్టి కుటుంబాలను గాని, గ్రామ వార్డును గాని, గ్రామాన్ని గాని దత్తత తీసుకోవచ్చు అన్నారు. బంగారు కుటుంబాల అవసరాలను బట్టి వారికి చేయూతనివ్వడం ద్వారా సమాజంలో పేదవారు ఆర్థికంగా బలపడతారనె ప్రభుత్వ ఆశయాన్ని మార్గదర్శులకు తెలియజేయు నన్నారు.

# రాత్రి వేళ గస్తీ పటిష్టం... లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు






కర్నూలు, జూలై 8 (శ్రీచక్ర): రాత్రి గస్తీని పటిష్టం చేసి నేరాల నియంత్రణకు కృషి చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ని పటిష్టం చేశారు. సోమవారం అర్ధరాత్రి లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనుమానం వ్యక్త పరిచిన వారి వివరాలను ఆరా తీశారు. లాడ్జిలలో రాత్రి బస చేసే వ్యక్తుల గుర్తింపు కార్డులు తీసుకొని వివరాలు నమోదు చేయాలన్నారు. పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లాడ్జీల యజమానులు పోలీసులకు సహకరించాలని సూచించారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ తో రాత్రి వేళల్లో ఎటువంటి నేరాలు జరగకుండా రాత్రి గస్తీని పటిష్ట చేశారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల వేలి ముద్రలను సేకరించారు.

# శ్రీమద్రామాయణం జాతి జీవనాడి

**శ్రీనివాస రామానుజ దాసు**

**ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**





పాణ్యం, జూలై 8 (శ్రీచక్ర): భారతదేశపు జీవనాడి శ్రీమద్రామాయణమని, ఈ దేశంలో నివసించే ప్రతి వ్యక్తి శ్రీమద్రామాయణంలోని ఆదర్శ పాత్రలకు అనుగుణంగా జీవించడమే విలువలు కలిగిన జీవన విధానంగా ఈనాటికి ప్రజలందరి విశ్వాసమని నంబూరు శ్రీకాళీ వనాశ్రమం ప్రధానోపన్యాసకులు శ్రీనివాస రామానుజ దాసు ఉద్ఘాటించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం, తమ్మరాజు పల్లె గ్రామంలోని శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు శ్రీమద్రామాయణంపై సుదీర్ఘమైన ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతు తమ్మరాజు పల్లెలో నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ద్వారా సనాతన ధార్మిక వ్యాప్తికి విస్తృతమైన కృషి జరుగుతున్నదని అన్నారు. ఉపన్యాసానంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల విజయలక్ష్మి శేషారెడ్డి, ఎం.పి.టి.సి. ముచ్చు వెంకటేశ్వర్లు, కాకర్ల మధు, బత్తుల పార్థసారథి, విశ్రాంత ఆర్.ఐ. వెంకటరామిరెడ్డి, దుబాయి శ్రీను, ముద్దవరం మద్దెన్న, మల్లెల వెంకటసుబ్బయ్యతోపాటు శ్రీ రామేశ్వరస్వామి భజన బృందం పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ కేసులను సమీక్షించిన న్యాయమూర్తి

కర్నూల్ లీగల్, జులై 8 (శ్రీ చక్ర ): జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా సదన్ లో మంగళవారం "హిట్ అండ్ రన్" కేసులపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో కర్నూలు, నంద్యాల జిల్లాల రెవెన్యూ అధికారులు, నంద్యాల ఆర్టీవో, కర్నూలు జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, కర్నూలు రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, నంద్యాల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, డోన్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు



# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్ రెడ్డి**





కల్లూరు, జూలై 8 (శ్రీచక్ర): దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా కల్లూరు అర్బన్ 29వ వార్డులోని షరీన్ నగర్ లోని డాక్టర్ వైయస్సార్ విగ్రహం దగ్గర జయంతి వేడుకలు నిర్వహించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలకు నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్య ప్రధాతగా,విద్యాప్రదాతగా, రైతులకు ఉచిత కరెంటు,రైతులకు రుణమాఫీ, ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి రెడ్డిది అని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 నుండి 2024వరకు కూడా సంక్షేమ పథకాలు చూడడం జరిగింది..పార్టీలకు అతీతంగా,కుల,మత బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ది అన్నారు. ఇప్పుడు తెలుగుదేశం నాయకులను చూస్తే ఎలక్షన్ల ముందర సూపర్ సిక్స్ పథకాలు అని ప్రజలను మోసం చేశారు..చంద్రబాబు నాయుడుకి ఓట్లు వేసి ప్రజలందరూ కూడా మూడుసార్లు మోసపోయారు. నాలుగోసారి వయసు అయిపోయింది లే కచ్చితంగా ప్రజలకు చెప్పిన మాట నెరవేరుస్తాడు అనే ఉద్దేశంతో ఓట్లు వేశారు.. చంద్రబాబు నాయుడునీ ఒక్కడిని నమ్మలేదు కానీ ఆయన పక్కన నరేంద్ర మోదీ,పవన్ కళ్యాణ్ ముగ్గురు కలిసి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తారు లే అని ధైర్యంగా సూపర్ సిక్స్ పథకాలు అని ఓట్లు వేసి మోసపోయారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, హేమలత గారు, హుస్సేన్ ఆలం, పిడి భాష, భూపాల్ రెడ్డి, రత్నం, హేమలత, మంగలి ప్రసాద్ , బోయ శివకుమార్ ,గౌడ్ , వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు,దండు లక్ష్మీకాంత రెడ్డి, నారాయణ రెడ్డి, లక్ష్మి రెడ్డి ఎం, గాజుల శ్వేతా రెడ్డి, బెల్లం మహేశ్వర్ రెడ్డి, అక్కిమి హనుమంత రెడ్డి ,పందిపాడు శివశంకర్ రెడ్డి, భీమేశ్వర రెడ్డి , గోపాల్ రెడ్డి , పెద్దన్న , ప్రతాపరెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , భీమశంకర్ రెడ్డి , ఇనుస్ భాష , కృష్ణమూర్తి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు వార్డులోని సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద పేద రైతుల పొలాల్లో లక్ష ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్

**జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 6 వేల ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటల పెంపకం లక్ష్యం**

**జిల్లాలో ఈ రోజు వెయ్యి ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాం :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, జూలై 08 (శ్రీచక్ర): ఉపాధి హామీ పథకం కింద పేద రైతుల పొలాల్లో లక్ష ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్ లక్ష్యం కాగా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 6 వేల ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటల పెంపకం లక్ష్యం గా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ లో భాగంగా మంగళవారం కర్నూలు మండలంలోని రుద్రవరం గ్రామంలో ఖాసిం అనే రైతు పొలంలో జిల్లా కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే మామిడి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 6 వేల ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటల పెంపకం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని, అందులో భాగంగా తొలిరోజే కర్నూలు జిల్లాలో 1000 ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టామన్నారు. వ్యవసాయ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటలతో రైతులకు అధిక ఆదాయం సమకూరుతోందన్నారు. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 0.25 ఎకరాల నుంచి 5 ఎకరాల భూమి కలిగిన జాబ్ కార్డుదారులకు ఉద్యానవన పంటలు పెంచుకునేందుకు ఉపాధి హామీ కింది నిధులను మంజూరు చేస్తారన్నారు. ఆయా రైతుల పొలాల్లో వేసే మొక్కల రకాలను బట్టి రేటు, వాటికి వేసే ఎరువులు, నిర్వహణ వ్యయం తదితర ఖర్చులను ఉపాధి నిధుల నుంచి అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మామిడి మొక్కలను నాటుతూ అక్కడే ఉన్న రైతు ఖాసిం తో మాట్లాడారు..ఎన్ని ఎకరాల పొలం ఉంది, ఇంతకు ముందు ఏమి పంటలు సాగు చేశారు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు..ఈ సందర్భంగా రుద్రవరం గ్రామంలో శ్మశాన వాటిక కొరకు ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. వెంటనే ప్రభుత్వ స్థలం గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డ్వామా పిడి వెంకటరమణయ్య, డ్వామా ఏపిడి పద్మావతి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, ఎంపిడిఓ రఘునాథ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

**తల్లికి వందనం పథకం అమలుపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి**

**పి 4 పాలసీ అమలుకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలి**

**పీఎం సూర్య ఘర్ పథకం అమలును అత్యధిక ప్రాధాన్యత గా భావించాలి**

**వర్షాకాలం మొదలైనందున గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటి క్లోరినేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**ఈ నెల 17 వ తేదీ లోపు బీఎల్వో లకు ట్రైనింగ్ పూర్తి కావాలి**

**జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**




కర్నూలు, జూలై 8 (శ్రీచక్ర): ఈ నెల 10 వ తేదీన జిల్లాలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 ను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం పి 4 పాలసీ, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్,తల్లికి వందనం, పి ఎం సూర్య ఘర్, ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్యం, బీఎల్వో లకు ట్రైనింగ్ అంశాల పై సబ్ కలెక్టర్,ఆర్డీవోలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు,, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు,మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు.. ప్రజా ప్రతినిధులకు, తల్లిదండ్రులకు, పూర్వ విద్యార్థులకు అందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. కార్యక్రమానికి సంబంధించి అప్రూవల్ బ్యాక్ డ్రాప్ వస్తుందని, దానిని మాత్రమే కార్యక్రమంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..విద్యార్థులకు యూనిఫామ్స్, మొక్కలు, హోలిస్టిక్ కార్డ్స్ అన్నీ రేపు మధ్యాహ్నం లోపు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు అందేలా చూడాలని కలెక్టర్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.. మధ్యాహ్న భోజనం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, కళాశాలలు, పాఠశాల ల సుందరీకరణ, షామియానా తదితర ఏర్పాట్లను చేయాలని, ఎక్కడా, ఎలాంటి లోపం లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పలు మండలాల ఎంపీడీవోలతో మాట్లాడి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పథకం అమల్లో భాగంగా ఆధార్ నమోదులో పొరపాట్లు రేషన్ కార్డులు, భూమికి సంబంధించిన సమస్యలపై వాళ్లు ఫిర్యాదులు వచ్చాయని వీటిని రేపు సాయంత్రం లోపు పరిష్కరించాలని ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు.. తల్లికి వందనం పథకం కింద అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకూడదని కలెక్టర్ పేర్కొన్నారు..జాయింట్ కలెక్టర్ తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించి గ్రీవెన్స్ లు అన్నీ పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పి 4 పాలసీలో భాగంగా జిల్లాలో కు నిర్దేశించిన 50701 బంగారు కుటుంబాలను 10 రోజుల్లోపు లోపు దత్తత తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఇందుకోసం గ్రామ మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి, మార్గదర్శులను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బంగారు కుటుంబాలకు సాయం చేయడం అంటే ఆర్థికంగా అనే కాదని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడం, విద్యకు సంబంధించి గైడ్ చేయడం తదితర అంశాలు కూడా చేయవచ్చని కలెక్టర్ సూచించారు.. పారిశ్రామికవేత్తలు, చదువుకున్న వారు, బయట ఉన్నవారు, ఉద్యోగులు ఎవరైనా ముందుకు రావచ్చని, అలాంటివారిని గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలును అత్యధిక ప్రాధాన్యత గా భావించి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో ఈ పథకం కింద 84 83 దరఖాస్తులు రిజిస్టర్ కాగా, ఇందులో 652 మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. దేవనకొండ, చిప్పగిరి, మంత్రాలయం, హోలహర్వి, మద్దికెర, కృష్ణగిరి మండలాల ఏఈలు పురోగతిలో జీరో చూపించారని, వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ని ఆదేశించారు. వర్షాకాలం మొదలైనందున గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటి క్లోరినేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలని, తాగునీటి ట్యాంకులను తరచూ శుభ్రం చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు..ప్రతి రోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ జరిగేలా చూడాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. చెత్త సేకరణ సక్రమంగా అమలు జరుగుతోందా లేదా అని ప్రతిరోజూ నివేదికను తెప్పించుకోవాలని కలెక్టర్ డిపిఓను ఆదేశించారు.. కేసీ కెనాల్ కు, ఎల్ ఎల్ సి కి త్వరలో నీరు విడుదల కానందున చెరువుల బండ్స్ బలోపేతంగా ఉన్నాయా లేదా అని చెక్ చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్లను ఆదేశించారు..కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 8 నుంచి 17వ తేదీ వరకు బిఎల్ఓ ల ట్రైనింగ్ పూర్తిచేయాలని కలెక్టర్ ఈఆర్వోలను ఆదేశించారు. బి ఎల్ ఓ లందరూ ట్రైనింగ్ లో కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, బనీజూ ప్రకారం ఈ ట్రైనింగ్ ను నిర్వహించాలని కలెక్టర్ ఈఆర్వోలను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

**విద్యాసంస్థల వద్ద 100 గజాల పరిధిలలో పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధం**

**సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం**

కర్నూలు, జూలై 8 (శ్రీచక్ర): జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద 100 గజాల దూరంలో సిగరెట్ మరియు పొగాకు సంబంధిత పదార్థాలు అమ్మడం నిషేధించడమైనదని, ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పోలీసు అధికారులు తమ పరిధులలోని ఆయా పాఠశాలు, కళాశాల, విద్యాసంస్థలను సందర్శించి 100 గజాలలోపు టీ షాపులు, పాన్ షాపులు, కిరాణం షాపులలో సిగరెట్లు, ఖైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధమని షాప్ నిర్వహకులకు తెలిపారు. విద్యాసంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులను విక్రయించే షాపుల యజమానులకు (సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం), కాట్పా యాక్ట ప్రకారం జరిమానాలు విధించారు. సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి ఉద్దేశించిన కార్యక్రమమని పోలీసు అధికారులు తెలిపారు. యువత భవిష్యత్ ని కాపాడేందుకు ఈ తరహా నిషేధిత పదార్థాల వినియోగాన్ని నిరోధించాల్సిన అవసరం ఉందని పోలీసు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి యువతను పాడు చేసే మత్తు పదార్థాలు , అక్రమంగా పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు కలిగి ఉండి విక్రయాలు జరిపినా ఆఖుం చట్టం ప్రకారం ఆ షాపులను సీజ్ చేసి , షాపు యజమానుల పై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# సమ్మెను జయప్రదం చేయండి సిపిఎం



జీలుగుమిల్లి జూలై 8 (శ్రీ చక్ర)ఈనెల 9 బుధవారం జరిగే అఖిలభారత సమ్మె జయప్రదం చేయాలని సిపిఎం, జీలుగుమిల్లి శాఖ ప్రజలకు పిలుపునిచ్చింది శాఖ కార్యదర్శి ఎన్ వి అపారావు మంగళవారం ప్రకటన విడుదల చేశారు బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మికులు జర్నలిస్టులు రైతాంగ చట్టాలను లేబర్ కోడలుగా మార్చేసి హక్కులను కాల రాస్తుందని ఆయన అన్నారు కార్మిక చట్టాలు కాపాడుకునేందుకు జర్నలిస్టు హక్కులు నిలబెట్టుకునేందుకు రైతాంగ హక్కులు నిలబెట్టుకునేందుకు అన్ని రంగాల ప్రజలు సమ్మెలో పాల్గొవాలని ఆయన పిలుపునిచ్చారు బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఉద్యోగ కార్మిక రైతు అసంఘటిత కార్మిక జర్నలిస్టు హక్కులు జీవనోపాధికి తీవ్ర విఘాతం కలుగ చేస్తుందన్నారు ఫలితంగానే నేడు ఆకలి భారత్గా కేంద్ర ఘనాంకాలు చెబుతున్నాయన్నారు ఆకలి భారతిగా తొలగి పోవాలంటే కార్మిక చట్టాలను రక్షించుకోవాలని జర్నలిస్టు హక్కులు నిలబెట్టుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు సమ్మెలో పాల్గొవాలని ఆయన పిలుపునిచ్చారు ప్రకటన విడుదల చేసిన వారిలో శాఖ సభ్యులు చిట్టి బొమ్మ కొండలరావు వాస బత్తుల రమణమూర్తి వారా వెంకటేశ్వరావు నేలటూరి నిర్మల తదితరులు ఉన్నారు

# ముస్తాబాద్ బాబా దేవాలయంలో ఈనెల 10న గురుపౌర్ణమి వేడుకలు





విజయవాడ, జులై 8 (శ్రీచక్ర): కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఈ నెల 10వ తేదీ గురువారం... గురు పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ జి వి ఎస్ పద్మావతి ట్రస్టీలు సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు,ఎం దుర్గాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి స్వరూప శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రీతిగా శ్రీచక్ర నవావర్ణార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర పూజ ఋత్విక్ వరుణ, మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు, శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కళశాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, లక్ష్మీ గణపతి పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం జరుగుతాయని ఆలయ చైర్మన్ పద్మావతి తెలిపారు. యాజ్ఞాక బ్రహ్మ శ్రీకరం మురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ పద్మావతి కోరారు.

# మోడీ సూపరిపాలన పై కరపత్రాలు పంపిణీ

## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో పథకాలపై అవగాహన

రామచంద్రపురం, జూలై 8 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా 11 సంవత్సరముల ప్రధాని మోడీ సుపరిపాలన, సేవ పేదల సంక్షేమం పథకాల అభివృద్ధిపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈమేరకు మంగళవారం స్థానిక సర్పంచి బిజెపి నేత నాయుడు సతీష్ రావు పలువురు బిజెపి శ్రేణులతో కలిసి గత 11 సంవత్సరాలుగా దేశ ప్రధాని మోడీ ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి చైతన్ విషయాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేసి అవగాహన కల్పించారు .అనంతరం సూపరిపాలనపై ముద్రించిన కరపత్రాలను స్థానిక గ్రామ ప్రజలకు అందజేశారు.




# బంధనపూడి గ్రామాన్ని హరిత గ్రామంగా మారుద్దాం...!

**సర్పంచ్ దేగల తిరుమలవేణి**
**ఇంటింటికి మొక్క అందిస్తా బాధ్యతగా పెంచండి**
**ఒక చెట్టు నాటడం ఒక ప్రాణానికి ఊపిరి పోసినట్లే**
**సొంత ఖర్చులతో ఇంటింటికి మొక్కను అందించేలా సర్పంచ్ శ్రీకారం**



కాజులూరు,జూలై,8( శ్రీచక్ర)పర్యావరణ పరిరక్షణలో భాగంగా తాను ప్రత్యేకించి గ్రామంలో ఇంటింటికి పచ్చని మొక్కను అందజేస్తానని వాటిని బాధ్యతగా పెంచి పర్యావరణం పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ,బంధనపూడి గ్రామాన్ని హరిత గ్రామంగా మారుద్దాం మని సర్పంచ్ తిరుమల వేణి సత్యనారాయణ కోరారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో వనమహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో మూడువందలకుపైగా చెట్లు నాటే కార్యక్రమం సర్పంచ్ తో పాటు అధికారులు గ్రామ ప్రజలు కలిసి విజయవంతంగా నిర్వహించారు. తొలుత సర్పంచి తిరుమల వేణి చేతుల మీదుగా మొక్కలు నాటడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమల వేణి , గ్రామ కార్యదర్శి , పంచాయతీ సిబ్బంది, వీఆర్వో , గ్రామ ప్రజలు సంయుక్తంగా పాల్గొని పర్యావరణ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతీ ఇంటికి మొక్కలను పంచాయితీలో తన సొంత ఖర్చులతో ఉచితంగా అందచేసే ఏర్పాటు చేస్తానని వాటిని బాధ్యతగా పెంచి పర్యావరణం పరిరక్షణలో భాగంగా బాగస్వాములు కావాలని కోరారు."ఒక చెట్టు నాటడం అనేది ఒక ప్రాణానికి ఊపిరి నాటినట్లే అవుతోందని భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందించాలంటే ప్రతీ ఒక్కరూ మొక్క నాటి దానికి రక్షణ కల్పించాలి" అని ఈసందర్భంగా తిరుమల వేణి పిలుపునిచ్చారు .గ్రామ స్థాయిలో ఈ విధమైన పర్యావరణ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెరిగేలా చేయడం మరియు గ్రామాన్ని హరిత గ్రామంగా మార్చే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించనున్నట్టు అధికారులు సైతం తెలియజేసారు.

# త్రాగునీరు అందించి రహదారి పునః నిర్మాణం చేపట్టాలి

**మంత్రికి మొరపెట్టుకున్న నామవానిపాలెం గ్రామ ప్రజలు.బారీగా తరలివచ్చిన మహిళలు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్ కు వినతులు**





కాజులూరు, జూలై 8(శ్రీచక్ర)తమ గ్రామానికి గత కొన్ని నెలలుగా త్రాగునీరు లేక అలమటించిపోతున్నామని, అదేవిధంగా కోలంక గ్రామం నుండి నామవానిపాలెం వచ్చే రహదారి పూర్తిగా ధ్వంసమై గ్రామానికి రావాలంటే నానాయాతన పడుతున్నామని త్రాగునీరు రహదారిని మెరుగుపరిచి పుణ్యం కట్టుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ని నామవానుపాలెం గ్రామస్తులు ముక్తకంఠంతో కోరారు. కాజులూరు మండల పరిధిలో కోలంక, నామవానిపాలెం, పల్లెపాలెం గ్రామాల్లో మంత్రి సుభాష్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని స్థానిక ప్రజల వద్దకు వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాలను స్థానిక ప్రజలకు వివరిస్తూ వారి అభిప్రాయాల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో మండలానికి చెందిన నామవానిపాలెం గ్రామానికి మంత్రి సుభాష్ రాక తెలుసుకున్న ప్రజలు భారీ స్థాయిలో స్థానిక సర్పంచ్ భూపతిరాజు వెంకట సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో తరలివచ్చారు. తొలుత అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం స్థానికంగా గల అంబేద్కర్ విగ్రహనికి విగ్రహానికి మంత్రి సుభాష్ పూలమాలు వేశారు. ఈ సందర్భంగా స్థానిక, సర్పంచ్ భూపతి రాజు వెంకట సూర్యనారాయణ రాజు తో పాటు గ్రామానికి చెందిన పలువురు ప్రజలు తమ గ్రామానికి ప్రధాన మార్గమైన కోలంక -నామవానిపాలెం రహదారి పూర్తిగా పాడైపోయే ప్రయాణం చేయాలంటేనే భయం భయంగా వస్తున్నామని రహదారిని పున: నిర్మించాలని మంత్రి సుభాష్ ని వేడుకున్నారు. అలాగే గ్రామానికి త్రాగునీరు రాక అలమడమటించి పోతున్నామని సుమారు ఆరు నెలల నుండి గ్రామానికి తాగునీరు లేకపోవడంతో పలు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ప్రత్యామ్నాయంగా గ్రామంలో గల ఓవర్హెడ్ ట్యాంకు నందు గల భావి నుండి పూర్వం వాడే పైప్లైన్ ద్వారా నీరు వస్తున్నప్పటికీ త్రాగడానికి పనిచేయటం లేదని , అవి కూడా సక్రమంగా రావడం లేదని మంత్రి సుభాష్ కు వివరించారు. దీంతో స్పందించిన మంత్రి సుభాష్ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన దిశగా పయనిస్తుందని పేర్కొన్నారు . ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం పలు పథకాలు అందజేస్తున్నామని త్వరలో రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వనీతోనే సాధ్యమని రాష్ట్ర ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలి పోయాయని, నేడు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రపంచ బహుళ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం జరుగుతుందని, తద్వారా యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గ్రామం చిన్నదైనప్పటికీ ఈకార్యక్రమానికి ఇక్కడ ప్రజలు ముఖ్యంగా మహిళలు భారీ స్థాయిలో తరలి రావడంతో మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తోపాటు పల్లిపాలెం,కోలంక తదితర ప్రాంతాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు .

# అభివృద్ధిని అడ్డుకునేందుకే జగన్ కుతంత్రాలు...!

**కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు**
**ఎన్ని ఆటకాలు కలిగించిన అభివృద్ధి..సంక్షేమం ఆపలేరు**
**ఫ్యాక్షనిజంకు జగన్ వంత పాడుతున్నారు**
**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్, ఎంపీ హరీష్**





రామచంద్రపురం, జూలై 8( శ్రీచక్ర)జగన్ ఎన్ని కుతంత్రాలు వేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని, ఫ్యాక్షనిజం కు వంత పాడుతూ జైలు యాత్రలు చేస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు విమర్శించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇరువురు రామచంద్రపురం లోని 7,8,9 వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ముందుగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇచ్చామన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో పులివెందుల పులిగా పిలిపించుకున్న జగన్ కూటమి విజయంతో పిల్లిలా మారిపోయారన్నారు. గత ఐదేళ్లలో కృరమైన పరిపాలనకు ప్రజలు భీతి చెందారన్నారు. తన పాలన నచ్చితేనే ఓట్లు వేయాలని ఎన్నికల్లో ప్రజలతో జగన్ అన్నారని, పాలన నచ్చలేదని అందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లే కే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసేవారని, జైలులో ఉన్న వారిని పరామర్శించడానికి జగన్ వెళుతూ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. సింగయ్య అనే వైసీపీ కార్యకర్త జగన్ కారుకిందపడి మరణిస్తే అతడిని పక్కకు తీసి మానవత్వం లేకుండా జగన్ వెళ్ళి పోయాడని మంత్రి సుభాష్ గుర్తు చేశారు. వైసీపీ పాలనలో అమర్ రాజా, కియా వంటి పెద్ద కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమేశాడని, కియా కార్ల పరిశ్రమకు ఆటంకాలు కలిగించాడని, కమీషన్ల కోసం కక్కుర్తి పడి పరిశ్రమలు రాకుండా చేశాడని మంత్రి సుభాష్ ధ్వజమెత్తారు. కూటమి పాలనలో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, రానున్న మూడేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ను సువర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. జగన్ ఇప్పటికీ మారలేదని రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అరాచకం సృష్టించాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని, ఆయన మండిపడ్డారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు సాగుతున్నాయి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కాకుండా కృషి చేసాం అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్,ఆర్అండ్ బి ద్వారా రోడ్లన్నీ బాగు చేసామన్నారు. కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపం పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్, డీఎస్సీ, త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా వారు ఇప్పటికీ ఆత్మ పరిశీలన చేసుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. జగన్ హయాంలో రాష్ట్రం ఆర్థిక పతనానికి గురైంది అన్నారు. ఇలాంటి వైసీపీ మళ్ళీ వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని ప్రజలే చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసంశెట్టి సత్యం, కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, అక్కల రిశ్వంత్ రాయ్, గరికపాటి సూర్యనారాయణ, చింతపల్లి వీరభద్రరావు , కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, నియోజకవర్గ, మండల నాయకులు, 7,8,9 వార్డుల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు





జీలుగుమిల్లి జులై 8 (శ్రీ చక్ర)ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, పి అంకంపాలెం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా జీలుగుమిల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆనాటి కాలంలో పేదలకు ఇల్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు రుణమాఫీ, గిట్టుబాటు ధరలు చేసి రాష్ట్ర ప్రజలకు మేలు చేశారని ఆ మహానుభావుడువి చిరస్మరణీయ కార్యక్రమాలు అని గుర్తు చేశారు.. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు గారి మోసపూరిత వాగ్దానలు గురించి తెలియజేశారు .ప్రజలు నమ్మి ఓటేసినందుకు ప్రజలను మోసం చేశారని ఏ వాగ్దానాలు అయితే ప్రజలకు చెప్పారో ఆ వాగ్దానాలు నిర్వహించలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ లో ఉన్న (క్యూ ఆర్ ) కోడ్ ని మీ మొబైల్ లో ఉన్న గూగుల్ ఆధారంగా స్కాన్ చేస్తే చంద్రబాబు 56 అబద్ధపు వాగ్దానాలు 6 గ్యారంటీలు. సమాచారం ఆధారంగా వీడియో ఆధారంగా కనబరుస్తాయని అవి గ్రామస్థాయిలో ఉన్న ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చంద ప్రసాద్ . బుట్టాయిగూడెం మండల ప్రెసిడెంట్ అల్లూరి రత్నాజీ . జిల్లా కార్యదర్శి బోద శ్రీనివాస్ రెడ్డి . రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ప్రెసిడెంట్ బూరుగు ప్రేమ్ కుమార్ మరియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

శ్రీచక్ర
బుధవారం జూలై 09 2025

# ప్రతి పంచాయతీలో పారిశుద్ధ్యం, అంగన్వాడీ లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

కొటక్కాడు పంచాయతీలో పారిశుద్ధ్యం,అంగన్వాడీ కేంద్రంను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే



నాగలాపురం,జూలై 08 (శ్రీచక్ర)సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొటక్కాడు పంచాయతీలో పారిశుద్ధ్యం మరియు అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించారు.స్థానిక స్థాయిలో పరిశీలన చేసిన అనంతరం,సంబంధిత అధికారులను పిలిపించి,అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శుభ్రత ఎంతో కీలకమని, ఎక్కడైనా మురికి,చెత్త డంపింగ్ ఉన్నట్లయితే వెంటనే తొలగించాలని సూచించారు. అలాగే,అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు శుభ్రమైన వాతావరణం,తాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.ప్రతి పంచాయతీలో పరిశుభ్రత కొనసాగించేలా పంచాయతీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని,అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ప్రజలకు మంచి సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ మానెటరింగ్ కమిటీ మెంబెర్ గుత్తి త్యాగరాజు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మత్తుపధార్ధాలు అమ్మకాలపై పోలీసులు తనిఖీలు



రామచంద్రపురం, జూలై 8 (శ్రీచక్ర) ఎపి డిజిపి హరీష్ కుమార్ గుప్త ఈగల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ ఉత్తర్వులను అనుసరించి కోనసీమ జిల్లా రామచంద్రాపురం సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో మంగళవారం ఆపరేషన్ సేవ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాలమేరకు రామచంద్రపురం నియోజకవర్గంలో పోలీసులు పలుచోట్ల మత్తు పదార్థాలు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించారు.ఈనెల 8.వనుండి 12.వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా స్కూలు కాలేజీలు విద్యా సంస్థల వంద మీటర్ల దూరంలో ఎటువంటి మత్తు పదార్థాలు గానీ సిగరెట్లు గాని గంజాయి గాని అమ్మకాలు జరగకుండా తనిఖీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిస్తున్న నేపథ్యంలో భాగంగా వివిధ ప్రాంతాలలో ఐదు షాపులలో తనిఖీలు నిర్వహించి నిషిద్ధ సిగరెట్లు నిశ్శబ్ద మత్తుపదార్థాలు అమ్మకాలపై దాడులు చేసి పలువురుకి ఫైన్ విధించారు 18 సంవత్సరాలు లోపు పిల్లలకు సిగరెట్లు గాని మత్తుపదార్థాలు గానీ అమ్మకాలు జరపరాదని చిన్న పిల్లలకు ఇటువంటి వస్తువులు అనగా సిగరెట్లు మత్తు కలిగించే పదార్థాలు అమ్మకాలు జరపవని బోర్డులను షాపులు ముందు ఉంచాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలు యొక్క నడవడికపై గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఏదైనా మత్తు పదార్థాలకు అలవాటు పడిన లేదా మత్తుపదార్థాలు సేవించిన యొక్క పిల్లలను డి అడిక్షన్ ద్వారా వారికి వాటికి దూరంగా ఉండేలాగా చర్యలు తీసుకొనబడతాయనితెలియజేశారు.ఈతనిఖీల్లో సిఐ వెంకటనారాయణ, ఎసై ఎస్ నాగేశ్వరరావు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# సీల్డ్ టెండర్లు,బహిరంగ వేలం వాయిదా

తిరుపతి,జూలై 08(శ్రీచక్ర)తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించాల్సిన వినాయక సాగర్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, దుకాణాల వేలంను కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.నగరపాలక సంస్థ పరిధిలోని (1).వినాయక సాగర్ పార్కు నందు ప్రవేశ రుసుము వసూలు మరియు పార్కింగ్ రుసుము వసూలు చేసుకొనే హక్కులు కొరకు, (2).వినాయక సాగర్ పార్కులోని గేమ్ జోన్ నిర్వహణకు,(3).కరకంబాడి మెయిన్ రోడ్డులో బొంతాలమ్మ గుడి వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ లోని రెండవ అంతస్తు ప్రస్తుతము ఉన్న యధాస్థితిలో మరియు 4.ఇందిరా మైదానము లో గల స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు క్రీడాకారుల నుండి నెలసరి రుసుములు వసూలు చేసుకొనే హక్కు కొరకు సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం ను జూలై 9వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సి ఉంది.అయితే కొన్ని అనివార్య కారణముల వలన వేలం ను వాయిదా వేస్తున్నామని తెలిపారు. తదుపరి సీల్డ్ టెండరు, బహిరంగ వేలం తేదీలను త్వరలో తెలియజేస్తామని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత రాజశేఖరరెడ్డి

రామచంద్రపురం ఇన్చార్జి సూర్య ప్రకాష్
రామచంద్రపురంలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు
కేకు కట్ చేసి స్వీట్లు పంచుకున్న పార్టీ శ్రేణులు
గజమాలతో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘన నివాళి
యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





రామచంద్రపురం, జూలై 8 (శ్రీచక్ర)రాష్ట్ర ప్రజల గుండెల్లో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచారని రామచంద్రపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పిల్లి సూర్య ప్రకాష్ అన్నారు. ఈ మేరకు మంగళవారంరామచంద్రపురం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలును ఆ పార్టీ శ్రేణులు జరుపుకున్నారు.తొలుత వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలువెత్తు విగ్రహానికి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్, ఆ పార్టీ శ్రేణులు,గజమాలను వేసి ఘన నివాళులు అర్పించారు . అనంతరం పార్టీ కార్యాలయం వద్ద భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు . ఈ సందర్భంగా జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు పిల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూదివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో విద్య వైద్యం ఆరోగ్యంపై దృష్టి పెట్టి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ యువజన విభాగం ఆధ్వర్యం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర,జిల్లా, మరియు 7 నియోజకవర్గాల, మండల స్థాయి అధ్యక్షులు హాజరైయ్యారు. వైఎస్సార్సీపి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్స్, జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ఎంపీపీ,ఎంపిటిసి లు, సర్పంచ్ లు, కో ఆప్షన్ సభ్యులు,మండల కన్వీనర్స్,మండల కమిటీ సభ్యులు,అనుబంధ విభాగ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, ఆపార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత నేత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు






కోట జూలై 8 (శ్రీ చక్ర ): దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి సందర్భంగా కోట క్రాస్ రోడ్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఉప్పల్ ప్రసాద్ గౌడ్ మాటాల్డు తూ రాజశేఖర్ రెడ్డి గారు పేద ప్రజల కొరకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్థిరస్తా యిగా నిలిచిపోయాడన్నారు కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయడం మరచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తుందన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ పాముల సురేంద్ర మాట్లాడుతూ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు పేద ప్రజల కోసం 108, 104, ఆరోగ్యశ్రీ రైతు రుణమాఫీ, పావలా వడ్డీకే రుణాలు ఇలాంటివి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించి పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు ఆయన అడుగుజాడల్లోనే మన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు తండ్రికి తగ్గ తనయుడిగా గత పరిపాలనంత సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి, పాదర్తి రాధాకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్, చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, వలిపి శ్రీనివాసులు, మల్లి సీనయ్య, పరంధామ రెడ్డి, శశిధర్ రెడ్డి, శేషు రెడ్డి, మండల జాయింట్ సెక్రెటరీ పాముల సురేంద్ర, కనుపూరు జగదీష్, సుధా రెడ్డి, తూపిలి నాగరాజు,ఉలసా కస్తూరయ్య యాదవ్, కర్లపూడి పెంచల య్య, కర్లపూడి బుజ్జయ్య, కాపులూరి శ్రీహరి, శంకరయ్య, ఆములూరి నాగార్జున, కర్లపూడి చిన్నయ్య, గంపా కోటేశ్వర రావు, మునెయ్య, పోతుకుంట హరిబాబు, పర్వతాల పరంధామయ్య, పలువురు సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నూరు శాతం అడ్మిషన్స్ జరగాలి

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన మౌలిక వసతులను కల్పించాం .. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం జూలై 8 (చక్ర )మంగళవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో తల్లికి వందనం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, రెసిడెన్షియల్ పాఠశాలలు, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం కార్యక్రమం అమలు చేస్తున్నారని, ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 10వ తేదీన రెండో విడత తల్లికి వందనం సొమ్మును విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేయనున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఒకటవ తరగతి విద్యార్థులుకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు వారి తల్లుల బ్యాంకు ఖాతాలకు జమ అవుతాయన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివే ఎస్సీ విద్యార్థులు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతా ప్రారంభించి బ్యాంకు ఖాతాను ఆధార్ లింక్ చేసుకునే విధంగా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నూరు శాతం అడ్మిషన్స్ జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.వి.ఎస్.బి రామాంజనేయరాజు, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన అధికారి జి.ప్రభాకర్ రావు, తణుకు, భీమవరం, నరసాపురం ఎ.ఎస్.డబ్ల్యూ.ఓలు, పోస్టల్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

రైతు పొలంలో పూల మొక్కలు నాటిన ఎమ్మెల్యే



నాగాలాపురం,జూలై08(శ్రీచక్ర):రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.మంగళవారం ఒక్క రోజే ప్రభుత్వం రాష్ట్రంలో 25 వేల ఎకరాలు రైతుల భూమిలో ఉచితంగా మొక్కలు నాటే ప్రక్రియను ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతుందన్నారు.అందులో భాగంగా నాగలాపురం మండలం కొట్టకాడు గ్రామంలోని రైతు పొలంలో పూల మొక్కలు నాటి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు అవసరమైన మామిడి,సపోటా, కొబ్బరి,జామ,ఉసిరి,టేకు,డ్రాగన్ ఫ్రూట్ వంటి చాలా రకాల మొక్కలతో పాటు మల్లె,రోజా వంటి పూల మొక్కలు పెంపకం ప్రభుత్వం ఉచితంగా చేపడుతుందన్నారు.ఉచితంగా గుంతలు తవ్వి మొక్కలు నాటించడంతో పాటు మూడేళ్ల పాటు ఎరువులకు,నీరు పట్టుట వంటి మెయింటేనెన్స్ పనులకు సైతం రైతులకు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జియో పెట్రోల్ బంక్ లో సెలెబ్రేషన్ వేడుకలు





కోట జూలై 8 (శ్రీ చక్ర): కోట మండలంలోని విద్యానగర్ సమీపంలో ఉన్న జియో పెట్రోల్ బంక్ వద్ద ఘనంగా 5 వ సెలెబ్రేషన్స్ వేడుకలును మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్యులు హాజరయ్యారు. అదేవిదంగా స్థానిక ఎస్ ఐ పవన్ కుమార్, ఆపరేటర్ వరుణ్ తేజ, పివి.సాయి లు ముఖ్య అతిధిలుగా విచ్చేశారు.జియో పెట్రోల్ బంక్ వల్ల ప్రజలకుఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, హరీష్, రఘురాంరెడ్డిరామచంద్రారెడ్డి,వెంక రెడ్డి వేణురెడ్డి, రాజా,రవి రెడ్డి,,ప్రభాకర్ రెడ్డి, బాబురావు,ఉదయ్ కిరణ్ లు పాల్గొన్నారు.

# రైతుల పొలాల్లో పండ్లతోటల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: జూలై 8, ( శ్రీ చక్ర)మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సన్న, చిన్నకారు రైతుల ఆర్థిక అభివృద్ధికి రైతుల పొలాల్లో పండ్లతోటల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. మంగళవారం పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామపంచాయతీలో కలిదిండి సూర్యనారాయణ రాజు వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి మొక్కలను నాటి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సన్న, చిన్నకారు రైతులు ఆదాయ ఆర్జనతో పాటు, ఉపాధి కూలీలకు నిరంతరం పని కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అటవీ ప్రాంతాన్ని పెంపొందించడం, పండ్ల తోటలు పెంపకం ద్వారా సన్న చిన్నకారు రైతులకు ఆదాయాన్ని సమకూర్చాలనే ఆలోచనతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ పనులు లేని కాలంలో ఉపాధి హామీ కూలీలకు కూడా పని కల్పించడంలో పండ్ల తోటలు పెంపకం ఎంతో దోహదపడుతుందన్నారు. 25 సెంట్లు నుండి ఐదు ఎకరాల భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు ఈ పథకానికి అర్హులని, మూడు సంవత్సరాల పాటు తోటల పెంపకంను జిల్లా నీటి యాజమాన్య సంస్థ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అంతర పంటలు వేసుకుంటే మరింత ఆదాయాన్ని అర్జించడానికి తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ఎకరాలలో ఉద్యానవన పంటల





పెంపకానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి, మన జిల్లాకు 1500 ఎకరాలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం 450 ఎకరాలలో సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో ి కలిగిన రైతుల వ్యవసాయ క్షేత్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలను నాటి మూడు సంవత్సరాల పాటు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని సన్న, చిన్న కారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.




# బ్రియాన్ లారా రికార్డును ఎందుకు బ్రేక్ చేయలేదంటే.. ముల్డర్ ఏం చెప్పాడో తెలుసా?

బులవాయో: జింబాబ్వేతో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తాత్కాలిక కెప్టెన్ వియాన్ ముల్డర్ 367 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. త్రిశతకంతో ఆకట్టుకున్న ముల్డర్.. తృటిలో బ్రియాన్ లారా రికార్డును బ్రేక్ చేసే అవకాశాన్ని వదులుకున్నాడు. టెస్టుల్లో లారా అత్యధికంగా 401 రన్స్ చేశాడు. అయితే ఆ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉన్నా.. ముల్డర్ మాత్రం ఆ ఛాన్స్ తీసుకోలేదు. ఎందుకు ఇన్నింగ్స్ డిక్లేర్ చేయాల్సి వచ్చిందో చెప్పిండు. బ్రియాన్ లారా మీద ఉన్న గౌరవం వల్లే తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసినట్లు చెప్పాడు. దక్షిణాఫ్రికా తన తొలి ఇన్నింగ్స్‌లో 626 రన్స్ చేయగా, ఫస్ట్



ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 170 రన్స్‌కే ఆలౌటైంది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 51 రన్స్ చేసింది.బ్రియాన్ లారా ఓ లెజెండరీ ప్లేయర్ అని, అతను 410 రన్స్ స్కోర్ చేశాడని, ఆ స్థాయి ఆటగాడి రికార్డును అలాగే ఉంచడం గౌరవప్రదంగా ఉంటుందని ముల్డర్ తెలిపాడు. ఒకవేళ మళ్లీ 400 రన్స్ స్కోర్ చేసే ఛాన్స్ వస్తే ఇలాగే చేయనున్నట్లు చెప్పాడు. తను తీసుకున్న నిర్ణయాన్ని కోచ్ శుక్రి కాన్‌రాడ్‌కు చెప్పినట్లు తెలిపాడు. తాను కూడా అదే చెప్పాడని, ఆ రికార్డు లెజెండ్ వద్దే ఉండనివ్వు అని, నా భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పలేం, కానీ బ్రియాన్ లారా రికార్డు ఆయన ఖాతాకే ఉంటే సరిపోతుందన్నాడు.గతంలో దక్షిణాఫ్రికా ప్లేయర్ హసీమ్ ఆమ్లా అత్యధికంగా టెస్టుల్లో 311 రన్స్ చేశాడు. ఆ రికార్డును ముల్డర్ బ్రేక్ చేశాడు. 2012లో ఓవల్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆమ్లా ఆ స్కోరు చేశాడు. ట్రిపుల్ సెంచరీ చేసిన రెండవ సౌతాఫ్రికా ప్లేయర్‌గా ముల్డర్ నిలిచాడు. అత్యంత వేగంగా త్రిశతకం చేసిన రెండో బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ముల్డర్ 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ చేయగా, వీరేంద్ర సెహ్వాగ్ 278 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ కొట్టాడు.ముల్డర్ తన ఇన్నింగ్స్‌లో 334 బంతులు ఆడాడు. దాంట్లో 49 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి.

# జో రూట్ వికెట్‌పై వివాదం.. ఇంగ్లండ్ ఫిర్యాదుకు ఎంసీసీ వివరణ!

ఎఔఆ లబ ఇఔఉ: ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ ఓటమి ఇంగ్లండ్ జట్టుకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. దీంతో ఇంగ్లండ్ క్రికెట్ నిపుణులు నోటికొచ్చినట్లు కొన్ని వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా భారత్ నిర్దేశించిన 608 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు ఇంగ్లండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో



బరిలోకి దిగింది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలుస్తుందని లేదా మ్యాచ్ డ్రా అవుతుందని అభిమానులు ఊహించారు. ఇంగ్లండ్ మ్యాచ్‌ను డ్రా చేసుకోవాలంటే జో రూట్ భారీ ఇన్నింగ్స్ ఆడాలని ఆశించారు. ఈ దశలో జో రూట్ 6 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఆకాష్ దీప్ అద్భుతమైన బౌలింగ్‌కు స్టంప్స్ చెల్లాచెదురై ఔటయ్యాడు.ఇది మ్యాచ్‌లో కీలక మలుపు తప్పింది. దీని కారణంగా ఇంగ్లండ్ జట్టు 271 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ సందర్భంగా ఆకాశ్ దీప్ జో రూట్‌కు వేసిన బంతి “బ్యాక్ ఫుట్ నో బాల్” అని, అంపైర్లు దీనిని నో బాల్‌గా ప్రకటించి ఉండాలని ఇంగ్లండ్ నిపుణులు పేర్కొన్నారు. దీని వల్ల జో రూట్ తప్పుగా ఔటయ్యాడని వారు వాదించారు. దీనిపై భారత అభిమానులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆకాష్ దీప్ బంతిని సరైన పద్ధతిలో వేశాడని.. ఇంగ్లండ్ ఓడిపోయిన తర్వాత అందుకు కారణాలను వెతుకుతోందని మండిపడ్డారు.ఈ నేపథ్యంలో ఐసీసీ కోసం నియమాలను రూపొందించి వాటిని పరిరక్షించే మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్(ఓఅఅ) ఈ విషయంపై స్పష్టతనిచ్చింది. “బ్యాక్ ఫుట్ నో బాల్” నియమం ప్రకారం.. బౌలర్ మొదట తన కాలు ఎక్కడ పెడితే అది క్రీజు లోపల ఉండాలి. అది లోపల లేకపోతేనే అది నో బాల్ అవుతుంది. అయితే ఆకాష్ దీప్ మొదట తన కాలును సరైన స్థలంలో పెట్టి బంతిని వేసిన తర్వాతే అతని కాలు క్రీజు వెలుపలికి వెళ్లిందని.. కాబట్టి అది నో బాల్ కాదని ఎంసీసీ స్పష్టం చేసింది. ఈ వివరణతో ఇంగ్లండ్ చేసిన ఫిర్యాదుకు తెరపడింది.

# వికెట్ రాలేదని సుందర్‌ను తిట్టేసిన మియా భాయ్..

ఎఔఆ లబ ఇఔఉ: భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ సహచర ఆటగాడు వాషింగ్టన్ సుందర్‌ను తీవ్రమైన అసభ్య పదజాలంతో దూషించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టు మ్యాచ్ ఐదో రోజు ఆటలో ఈ సంఘటన చోటుచేసుకుంది.ఈ మ్యాచ్‌లో భారత జట్టు ఇంగ్లండ్ జట్టుకు 608 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 72 పరుగులకే మూడో వికెట్లు కోల్పోయింది. ఈ నేపథ్యంలో ఐదో రోజు ఆట ప్రారంభమైంది. సాధారణంగా రోజు ప్రారంభంలో మహ్మద్ సిరాజ్ బౌలింగ్ చేస్తాడు. అయితే ఈ సారి అందులో మార్పు జరిగింది. ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్ మొదట బౌలింగ్ చేశారు. ఇద్దరూ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు.ఆ తర్వాత చాలాసేపటి వరకు మహ్మద్ సిరాజ్‌కు బౌలింగ్ చేసే అవకాశం లభించలేదు. అప్పుడు తాను వికెట్ తీయలేకపోవడంతో మహ్మద్ సిరాజ్ నిరాశ చెందాడు. అదే సమయంలో ఇంగ్లండ్ ఆటగాడు జేమీ స్మిత్ కొట్టిన బంతి కవర్స్ దిశలో ఉన్న వాషింగ్టన్ సుందర్‌ను దాటి వెళ్లింది. ఆ బంతిని పట్టుకోవడానికి ప్రయత్నించిన వాషింగ్టన్ సుందర్ దాన్ని జారవిడిచాడు. దీనిని సద్వినియోగం చేసుకుని బెన్ స్టోక్స్, జేమీ స్మిత్ ఒక పరుగు తీశారు. దీంతో కోపోద్రిక్తుడైన మహ్మద్ సిరాజ్.. వాషింగ్టన్ సుందర్ ను చూసి హిందీలో ఒక అసభ్య పదాన్ని ఉపయోగించాడు. అంతే కాకుండా తన కోపాన్ని ముఖ కవళికల ద్వారా కూడా చూపించాడు. దీనిపై అభిమానులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.మహ్మద్ సిరాజ్ మ్యాచ్‌ల సమయంలో చాలా దూకుడుగా ఉంటాడు. ప్రత్యర్థులను భయపెట్టడానికి సిరాజ్ అలా ఉండవచ్చు. అయితే మహ్మద్ సిరాజ్ సహచర ఆటగాళ్లతో కూడా చాలా కోపంగా ప్రవర్తిస్తున్నాడని అభిమానులు ఎత్తిచూపుతున్నారు. వికెట్ లభించకపోవడంతో సిరాజ్ నిరాశ చెంది ఉండవచ్చు. కానీ దానిని సహచర ఆటగాళ్లపై చూపించకూడదని అంటున్నారు.ఈ మ్యాచ్‌లో మహ్మద్ సిరాజ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు తీసినప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ మాత్రమే తీశాడు. ఆకాష్ దీప్ అద్భుతంగా రాణించి మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు పడగొట్టాడు. భారత జట్టు 336 పరుగుల తేడాతో విజయం సాధించింది



# వింబుల్డన్‌లో ఒత్తిడి.. ఇండోపాక్ మ్యాచ్ లాంటిది : విరాట్ కోహ్లీ



లండన్: క్రికెట్‌తో పోలిస్తే వింబుల్డన్ సెంటర్ కోర్టులోనే ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని టీమిండియా క్రికెటర్ విరాట్ కోహ్లీ అన్నారు. వింబుల్డన్ టెన్నిస్ టోర్నీలో భాగంగా జరిగిన జకోవిచ్ వర్సెస్ అలెక్స్ డీ మినార్ మ్యాచ్‌ను కోహ్లీ తిలకించాడు. అయితే ఆ సమయంలో మాజీ టెన్నిస్ ప్లేయర్, కామెంటేటర్ విజయ్ అమృత్‌రాజ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కోహ్లీ మాట్లాడారు. కిక్కిరిసిన స్టేడియంలో క్రికెట్ ఆడడం కన్నా.. వింబుల్డన్‌లోని సెంటర్ కోర్టులో టెన్నిస్ మ్యాచ్ ఆడడమే తీవ్ర వత్తిడిని కలిగిస్తుందని కోహ్లీ అభిప్రాయపడ్డాడు. కేవలం ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌లో ఉండే వత్తిడి మాత్రమే వింబుల్డన్ మ్యాచ్‌లతో పోల్చవచ్చు అన్నారు.ప్రేక్షులతో నిండిపోయిన స్టేడియంలో ఆడడం వత్తిడితో కూడుకున్నదే అని, కానీ వింబుల్డన్ సెంటర్ కోర్టులో ఆడితే ఆ వత్తిడి మరోలా ఉంటుందని కోహ్లీ చెప్పాడు. ఎందుకంటే టెన్నిస్ కోర్టులో ప్రేక్షకులు మరీ దగ్గరగా కూర్చుకుంటారని చెప్పారు. క్రికెట్‌లో మేం బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ప్రేక్షకులు చాలా దూరంగా ఉంటారని, వాళ్ల కామెంట్లు మనకు వినబడవు. కేవలం బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు మాత్రమే ప్రేక్షకుల అరుపులు వినిపిస్తాయన్నారు. అక్కడ వ్యక్తిగత స్కిల్‌తో పెద్ద ఆటపై ప్రభావం ఏమీ ఉండదన్నారు.కానీ టెన్నిస్‌లో మాత్రం టెన్షన్ అంతా లైన్ మీదే ఆధారపడి ఉంటుందని కోహ్లీ అన్నాడు. బేస్ లైన్‌కు కాస్త అటు ఇటు పడినా ఫలితం మరోలా ఉంటుందన్నారు. టెన్నిస్‌లో ఆటగాళ్లకు వత్తిడి ఎక్కువగా ఉంటుందన్నాడు. ఇక సెంటర్ కోర్టులో ఆడే మ్యాచ్‌లకు ఆ ప్రెజర్ మరీ అధికంగా ఉంటుందన్నారు. ఆ అంశంలో టెన్నిస్ ఆటగాళ్ల పట్ల అమితమైన గౌరవం ఉందన్నాడు. వరల్డ్‌కప్‌లోని ఇండోపాక్ మ్యాచ్‌లు, లేదా సెమీస్, ఫైనల్ మ్యాచుల్లో మాత్రమే తీవ్ర వత్తిడి ఉంటుందని, కానీ టెన్నిస్‌లో క్వార్టర్స్ నుంచే ఆ ఫీల్ ఉంటుందన్నారు.

# మూడో టెస్ట్‌కి ఇంగ్లండ్ జట్టు ఇదే.. అదే జరిగితే భారత్‌కు డేంజరే..!




ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో ఘోర ఓటమి తర్వాత మూడో టెస్ట్‌లో భారత్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని ఇంగ్లండ్ జట్టు పట్టుదలతో ఉంది. జూలై 10వ తేదీన లార్డ్స్ వేదికగా మూడో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ 16 సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. గాయం కారణంగా తొలి రెండు టెస్ట్‌లకు దూరమైన గస్ అట్కిన్సన్ ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. రెండో టెస్ట్‌కు ముందు ప్రకటించిన జట్టులో జోఫ్రా ఆర్చర్‌కి చోటు కల్పించిన విషయం తెలిసిందే.అయితే మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఘన విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న ఇంగ్లండ్ రెండో టెస్ట్‌లో అదే జట్టును కొనసాగించింది. దీంతో జోఫ్రా ఆర్చర్‌ని తుది జట్టులోకి (ఇనిణశ్రీజీనిట ఎవజీఎ) తీసుకోలేదు. కానీ, ఇంగ్లండ్ ప్లాన్ బెడిసికొట్టింది. దీంతో మూడో టెస్ట్ కోసం అదే జట్టును పకడ్బందీగా బరిలోకి దించాలని వ్యూహాలు రచిస్తోంది. తొలి రెండు టెస్టుల్లో అంతగా ప్రభావం చూపలేకపోయిన క్రిస్ వోక్స్‌ని జట్టు నుంచి తప్పించి అతని స్థానంలో ఆర్చర్ లేదా అట్కిన్సన్‌ని జట్టులోకి తీసుకొనే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఇంగ్లండ్ బౌలింగ్ అటాక్ బలపడనుంది. దీంతో భారత్‌కు కష్టాలు తప్పవని నిపుణుల అంచనా.కాగా, ఎడ్జ్‌బాస్టన్‌లో ఘన విజయం తర్వాత భారత్ మూడో టెస్ట్‌పై కన్నేసింది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా రెండో టెస్ట్ నుంచి విశ్రాంతి తీసుకున్న జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వస్తాడు. లార్డ్స్ పిచ్‌పై బుమ్రా సత్తా చాటే అవకాశం ఉంది. బుమ్రా జట్టులోకి వస్తే.. ప్రశిద్ధ్ కృష్ణని జట్టు నుంచి తప్పించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరి మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఎవరూ విజయాన్ని వరిస్తారో వేచి చూడాలి.

# మూడో టెస్ట్ బెన్ స్టోక్స్‌కు పెద్ద పరీక్ష: మైఖేల్ అథర్టన్

ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ చేతిలో ఓడిన ఇంగ్లండ్ జట్టు ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానంలో భారత్‌ను ఓడించాలని అనుకుంటోంది. జూలై 10వ తేదీ నుంచి లార్డ్స్ వేదికగా మూడో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌కు ( సవాల్ వంటిదని మాజీ ఆటగాడు మైఖేల్ ఆథర్టన్ అభిప్రాయపడ్డారు. ఈ టెస్ట్‌లో అతడు కఠినమైన సవాళ్లు ఎదురుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ టెస్ట్ మ్యాచ్ అతని నాయకత్వ పటిమ, మానసిక, శారీరక సామర్థ్యానికి పెద్ద పరీక్ష అని ఆయన అన్నారు.రెండో మ్యాచ్‌లో టాస్ సమయంలో పొరపాటు జరిగిందని ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ అంగీకరించారు. దీంతో స్టోక్స్ (ఃవని ాబినీఎవబ) కెప్టెన్సీ సామర్థ్యంపై అనుమానాలు వచ్చాయి. అయితే రాబోయే రెండు రోజులు స్టోక్స్‌కు చాలా ముఖ్యమని అథర్టన్ అన్నారు. “మొదటి టెస్ట్, రెండో టెస్ట్ మ్యాచ్‌కి మధ్య ఏడు రోజుల సమయం దొరికింది కానీ, రెండో టెస్ట్, మూడో టెస్ట్‌కి కేవలం మూడు రోజుల సమయమే ఉంది కాబట్టి.. ఆ సమయం స్టోక్స్‌కి ఎంతో ముఖ్యం. ఆ సమయంలోనే తిరిగి పుంజుకోవాలి” అని పేర్కొన్నారు. ఇంగ్లండ్ బ్యాటింగ్‌పై విశ్వాసం ఉందని.. సీమ్ దాడిని బలోపేతం చేయాలని.. అందుకు జోష్ టంగ్, బ్రైడన్ కార్స్ స్థానంలో జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్‌ను జట్టులోకి తీసుకోవాలని సూచించారు.



# స్లిమ్ గా కావాలని చూస్తున్నారా? అయితే కొబ్బరినూనె మ్యాజిక్ ట్రై చెయ్యండి!



ఆరోగ్యంగా ఉండాలని ఎవరి కోరుకోరు? ఈ భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యంగాను, అందంగా ఉండాలని కోరుకుంటారు. అంతేకాదు నాజుగ్గా ఉండాలని కూడా కోరుకుంటారు. అటువంటివారు బరువు తగ్గడం కోసం ఎన్నెన్నో చేస్తూ ఉంటారు. జిమ్ కు వెళ్లడం, డైట్ ఫాలో అవ్వడం ఇలా ఎన్ని చేసినప్పటికీ మంచి ఫలితం రాదు అటువంటివారు కొబ్బరినూనె మీ శరీరంపైన బరువు తగ్గడం కోసం చేసే మ్యాజిక్ తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు. కొబ్బరినూనెలో ఫుల్ పోషకాలు కొబ్బరి నూనెలో చాలా పోషకాలు ఉంటాయి. కొబ్బరి నూనె శరీరానికి కావలసిన ఎన్నో మంచి గుణాలతో సమ్మిళితమై ఉంటుంది. కొబ్బరి నూనెలో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వు ఆమ్లాలు చాలా ఉంటాయి. ఇవి ఆహారంలో అదనపు కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. సహజంగా కొబ్బరి నూనె జుట్టు ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగిస్తారు కానీ వంటకు కొబ్బరి నూనెను ఉపయోగించడం ఎంతో మంచిది. బరువు తగ్గాలంటే కొబ్బరి నూనె ఇలా తీసుకోవాలి చాలా ఆరోగ్యకరమైన కొబ్బరి నూనె వినియోగం వల్ల బరువు బాగా తగ్గే అవకాశం ఉంటుంది. కొబ్బరి నూనెను పరగడుపున తీసుకుంటే నెలరోజుల్లో మీ శరీరంలో చాలా మంచి మార్పు వస్తుంది. కొబ్బరినూనె బొద్దు కొవ్వును తగ్గిస్తుందని చెప్తారు. బరువు తగ్గాలనుకునేవారు కొబ్బరినూనెను ఏ విధంగా తీసుకోవాలి అంటే ఖాళీ కడుపుతో ప్రతిరోజు ఒక టీ స్పూన్ కొబ్బరి నూనె తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. కొబ్బరి నూనెతో చర్మం కాంతివంతం కొవ్వు త్వరగా తగ్గుతుంది. గోరువెచ్చని నీటిలో ఒక స్పూన్ కొబ్బరినూనె కలుపుకుని తాగినా మంచి ప్రయోజనం ఉంటుంది. దీనిని ప్రతిరోజు కచ్చితంగా పాటించటం వల్ల శరీరంలో పేరుకుపోయిన చెడు కొవ్వు నుండి విముక్తి లభిస్తుంది. ఒకే నెలలో మూడు కిలోల వరకు బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది. కొబ్బరినూనె మన చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. కొబ్బరినూనె ఇలా తీసుకున్నా లాభమే మనం తినే ఆహారంలో ఉండే చెడు కొవ్వులు మన శరీరంలో పేరుకుపోయి బరువు పెరగడానికి కారణమవుతాయి. అయితే కొబ్బరి నూనెలో ఉండే ట్రై గ్లిజరైడ్స్ ఇతర కొవ్వుల కంటే ఆరోగ్యకరంగా ఉంటాయి. ఇక కొబ్బరి నూనెను తేనెతో కలిపి రోజుకు మూడు నాలుగు సార్లు తీసుకోవడం కూడా ప్రయోజనం ఇస్తుంది.

# తరచూ శుభ్రం చేయకూడని శరీరభాగాలివే!

ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉండాలి. అయితే శుభ్రత పేరుతో పొద్దుకు పది సార్లు స్నానం చేసేవారు ఉంటారు. ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు వైద్యనిపుణులు. మన శరీరంలో కొన్ని భాగాలను ఎక్కువగా శుభ్రం చేయకూడదని, వాటికి ఎక్కువగా శుభ్రం చేయడం వల్ల అనేక అనారోగ్యసమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని, ఆయా శరీరభాగాల సెన్సిటివిటీ పెరుగుతుందని చెబుతున్నారు. మరి ఎటువంటి శరీరభాగాలను ఎక్కువ శుభ్రం చేయకూడదనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ముఖాన్ని పదేపదే కడుగుతున్నారా? చాలామంది ముఖం తెల్లగా ఉండాలని, నిగారింపును సొంతం చేసుకోవాలని పదేపదే ముఖాన్ని సబ్బుతో రుద్దుతూ కడుగుతూ ఉంటారు. ఇలా ముఖాన్ని పదేపదే శుభ్రం చేయడం మంచిది కాదు. రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కుంటే సరిపోతుంది కానీ తరచూ ముఖాన్ని స్క్రబ్ చేయడం వల్ల ధర్మంలో ఉన్న సహజ నూనెలు తొలగిపోయి ముఖం అందవిహీనంగా తయారవుతుంది. కనుక ముఖాన్ని పదేపదే ఎక్కువసార్లు రుద్ది శుభ్రం చేయకండి." ఈ శరీర భాగాన్ని ఎక్కువ శుభ్రం చేస్తే జరిగేదిదే ఇక ముక్కు లోపలి భాగాన్ని కూడా మనం ఎక్కువసార్లు శుభ్రం చేయకూడదు. ముక్కు లోపలి భాగంలో గాలిని శుభ్రపరిచే తేమను అందించే ఒక పొర ఉంటుంది. దీనిని ఊరికే ఎక్కువసేపు నీళ్లతో శుభ్రం చేస్తే ఈ పొర దెబ్బతిని, శుభ్ర పరిచే ఫిల్టర్ దెబ్బ తింటుంది. దీనివల్ల గాలిలో ఉన్న దుమ్ము చూడు ఈజీగా లోపలికి వెళుతుంది. ఈ శరీర భాగం విషయంలో జాగ్రత్త ఇక ఎక్కువగా శుభ్రం చేయకూడని శరీర భాగాలలో జననేంద్రియాలు కూడా ఒకటి. ఇవి చాలా సున్నితంగా ఉంటాయి. ఎక్కువసేపు సబ్బుతో రుద్దుతూ, నీళ్లతో తరచూ శుభ్రం చేస్తే దానికి ఉండే పీహెచ్ స్థాయిలు దెబ్బతింటాయి. సాధారణంగా ఒకటి రెండుసార్లు జననేంద్రియాలను శుభ్రం చేసుకోవచ్చు. కానీ పదే పదే సబ్బు రుద్దుతూ జననేంద్రియాలను శుభ్రం చేయడం మంచిది కాదు. ఎక్కువ శుభ్రం చేయకూడని శరీర భాగాలివే చాలామంది పాదాల మధ్య భాగంలోనూ, కంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని తరచూ శుభ్రం చేస్తూ ఉంటారు. ఇలా శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. కంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ఎక్కువసేపు నీటితో శుభ్రం చేస్తే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది పాదాల మధ్య భాగం కూడా చాలా సున్నితంగా ఉంటుంది. దానిని కూడా ఎక్కువసేపు రుద్దుతూ శుభ్రం చేయకూడదు. ఎక్కువసేపు రుద్దితే మురికి పోతుందని అనుకుంటే అది పొరపాటు. శరీరంలోని భాగాలను వాటి సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకుని మాత్రమే శుభ్రం చేసుకోవాలి.



# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్ధక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది. అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# బియ్యం తింటున్నారా? ఇది తెలిస్తే అస్సలే తినరు!




చాలామందికి బియ్యం తినే అలవాటు ఉంటుంది. ఇంట్లో ఎన్ని తినే ఆహార పదార్థాలు ఉన్నప్పటికీ వారి మనసు బియ్యం మీదనే పోతూ ఉంటుంది. అటు ఇటు తిరుగుతూ కాసిన్ని బియ్యాన్ని నోట్లో వేసుకుని తింటూ ఉంటారు. కానీ ఇళ్లల్లో పెద్దవాళ్లు బియ్యం తినకూడదని పదేపదే చెబుతారు. అయితే ఈ విధంగా బియ్యాన్ని తినడం వల్ల ఏం జరుగుతుంది? బియ్యం తినే అలవాటు ఈ లోపంతోనే ఎందుకు మన పెద్దవాళ్లు బియ్యం తినకూడదని పదే పదే చెబుతారు? అసలు వద్దన్నా వాళ్ళు బియ్యం ఎందుకు తింటారు? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. చాలామందిలో ఎవరు వద్దన్నా సరే బియ్యం తిని అలవాటు ఉంటుంది. పోషకాహార లోపం వల్లే ఈ సమస్య ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఐరన్ డెఫిషియన్సీ వల్ల, విటమిన్ బి12 శరీరంలో తక్కువగా ఉండడం వల్ల బియ్యాన్ని తినాలని చాలామంది ఫీల్ అవుతూ ఉంటారు "మజ్జిగన్నంలో పచ్చి ఉల్లిపాయ తింటున్నారా? ఇది తెలుసుకోండి" బియ్యాన్ని నేరుగా తింటే జరిగేదిదే బియ్యంలో మన శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు, క్యాల్షియం, ఫైబర్, ఐరన్, థియామిన్, రిబో ఫ్లేవిన్ తో సహా ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే బియ్యాన్ని పచ్చిగా తింటే మాత్రం అది ఏమాత్రం మనకు ఆరోగ్యాన్ని ఇవ్వదు. వండుకోకుండా బియ్యాన్ని నేరుగా తింటే ఎన్నో వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది. వండుకోకుండా బియ్యాన్ని తినడం వల్ల జీర్ణ సమస్య వస్తుంది. బియ్యం తినే వారిలో ఈ అనారోగ్య సమస్యలు కడుపునొప్పితో బాధపడాల్సి వస్తుంది. బియ్యాన్ని నేరుగా తినడం వల్ల శారీరకంగా అలసట, బలహీనత వంటి సమస్యలు వస్తాయి. బియ్యం లో లెక్టిన్ అనే మూలకం ఎక్కువ మొత్తంలో ఉండడం వల్ల ఇది కడుపు ఉబ్బరాన్ని, మలబద్ధకాన్ని, కడుపునొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. బియ్యం ప్రేగు కదలికలలో ఇబ్బందిని కలిగిస్తుంది. బియ్యాన్ని నేరుగా తినడం వల్ల మూత్రపిండాల సమస్యలు వస్తాయి. ఉనీజూజీశ్రీ ఎజీతీఎజీ: రామ్ గోపాల్ వర్మకు మూడు నెలల జైలు శిక్ష..! 5 5 నీరసం, రక్త హీనత సమస్యలతో ఇబ్బంది బియ్యం సులభంగా జీర్ణం కాదు కాబట్టి వీటిని తింటే వాంతులు, విరోచనాలు అయ్యే అవకాశం కూడా ఉంది..ఇక వీరు బియ్యం తినడం వల్ల రక్తంలోని తెల్ల రక్త కణాలు చనిపోతాయి. ముఖం పాలిపోతుంది. ఎప్పుడూ నీరసంగా డల్ గా తయారవుతారు. బియ్యం తినేవారిలో ఉత్సాహం లోపిస్తుంది. రక్తహీనత సమస్య వస్తుంది.

# రాత్రిపూట భోజనం చేయకుండా టిఫిన్ తింటున్నారా? ఇది తెలుసుకోండి!

ప్రస్తుత రోజుల్లో భోజనం చేయడాన్ని చాలామంది తగ్గించే స్తున్నారు. బిర్యానీలు అందుబా టులోకి వచ్చిన తర్వాత సమయవే ళలు లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు బిర్యానీలు.. అందులోను మాంసాహార బిర్యానీలు లాంగించేసి అనారోగ్యాలకు గురవుతున్నారు. కొంతమంది సమయం లేదని, మరికొందరు డైటింగ్ అంటూ రాత్రిపూట భోజనం మానేసి టిఫిన్ తింటుంటారు. ఆరోగ్య పరంగా ఇది చాలా క్లిష్టమైన విషయం. దీనివల్ల ప్రయోజనాలేమిటి? నష్టాలేమిటి? అనే విషయాలను తెలుసుకుందాం. భోజనం మానేయడంవల్ల కలిగే లాభాలు బరువు తగ్గడానికి సహాయపడుతుంది... రాత్రిపూట తినే ఆహారం సాధారణంగా జీర్ణం కాకుండా కొవ్వుగా మారిపోతుంది. అందుకే రాత్రి భోజనం మానేయడం వల్ల కొంతమేర బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మెరుగైన నిద్ర... రాత్రి భోజనం చేయకుండా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ పనిభారం తగ్గుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది..."ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!" రాత్రిపూట భోజనం మానేయడం వల్ల కలిగే నష్టాలు శక్తి లేకపోవడం... రోజంతా పనిచేసిన తర్వాత శరీరానికి శక్తి అవసరం. రాత్రి భోజనం మానేస్తే శరీరానికి కావాల్సిన శక్తి లభించదు.




దీంతో మరుసటి రోజు ఉదయం నీరసంగా అనిపించవచ్చు. జీర్ణ సమస్యలు... రాత్రిపూట భోజనం మానేస్తే అజీర్తి, ఆమ్లం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పోషకాల లోపం... రాత్రి భోజనంలో అవసరమైన పోషకాలు లభించకపోతే శరీరానికి పోషకాల లోపం ఏర్పడుతుంది. రాత్రిపూట తేలికపాటి టిఫిన్ తీసుకోవడం మంచిది. ఏమేం తినాలి.. ఏమేం తినకూడదంటే ఒక గ్లాస్ పాలు తాగాలి. గుడ్డు తింటే మంచిది. మొక్కజొన్న, ఫ్రూట్ సలాడ్, మొక్కజొన్న రొట్టె లాంటివి తినొచ్చు. కారంగా ఉన్న ఆహారం, ఎక్కువగా నూనె వాడిన ఆహారం, మసాలా ఆహారం, చక్కెర అధికంగా ఉన్న ఆహారం తీసుకోకూడదు. రాత్రి 7.00 గంటల తర్వాత తినడం మంచిది కాదు. తక్కువ పరిమాణంలో తినడంతోపాటు త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. రాత్రిపూట భోజనం చేయడం లేదా మానేయడం అనేది వ్యక్తిగత నిర్ణయం.




# నితిన్ తమ్ముడు కథలో బలహీనతలు

## కథాకథనంలో కానరాని సీక్వెన్స్




సుదీర్ఘ కెరీర్ ఉన్నా సరైన విజయం కోసం ఎదురు చూస్తున్న కథానాయకుల్లో నితిన్ ఒకరు. ఆయన నటించిన తాజా చిత్రమే 'తమ్ముడు'. 'వకీల్ సాబ్' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తుండటం, దిల్ రాజు నిర్మాత కావడం, లయ కీలక పాత్ర పోషించడంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఏ చిత్రానికైనా కథాకథనం ముఖ్యం. చెప్పదల్చుకుంది సూటిగా చెప్పకుంటే ఎంత పెద్ద హీరో సినిమా అయినా జనం లేచిపోతారు. ఇప్పుడు దర్శకుడు కూడా కథనంలో పెద్దగా శ్రద్ధ పెట్టినట్లుగా లేదు. జై (నితిన్) విలువిద్యలో దేశం తరపున ఆడి ఎన్నో పతకాలు సాధిస్తాడు. మరొక పెద్ద లక్ష్యంపై గురి పెట్టినా, ఏకాగ్రత కుదరదు. మనసుని ఏవో జ్ఞాపకాలు వెంటాడుతూ ఉంటాయి. అక్క స్నేహలత (లయ)తో ముడిపడిన జ్ఞాపకాలే అవి అని కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది. జై చిన్నప్పుడు జరిగిన కొన్ని సంఘటనలతో కుటుంబానికి దూరమవుతుంది స్నేహలత. ఇంకెప్పుడూ పుట్టింటి గడప తొక్కనని శపథం చేసి వెళ్లిపోతుంది. ఆ మాట ప్రకారమే తండ్రి చనిపోయినా, ఇంటి వైపు తిరిగి చూడదు. అక్క విషయంలో చేసిన ఓ చిన్న తప్పు జైని వెంటాడుతూ ఉంటుంది. ఆ తప్పు గురించి చెప్పి, మళ్లీ అక్కకు దగ్గరవ్వాలని తన స్నేహితురాలు చిత్ర (వర్ష బొల్లమ్మ)తో కలిసి బయల్దేరతాడు. తీరా అక్కడకు వెళ్లాక ఆమె తన కుటుంబంతో కలిసి అంబర గొడుగు అటవీ ప్రాంతంలో జరిగే అమ్మవారి జాతరకు వెళ్లినట్టు తెలుస్తుంది. అలాగే ఆమె తన పేరును ఝాన్సీగా మార్చుకున్నట్టు తెలుసుకుంటాడు. దీంతో తన సోదరిని కలిసేందుకు జై కూడా అటవీ ప్రాంతానికి వెళ్లేందుకు సిద్ధమవుతాడు. మరోవైపు ఝాన్సీ, ఆమె కుటుంబాన్ని అజర్వాల్ (సౌరభ్ సచ్‌దేవా) ముఠా లక్ష్యంగా చేసుకుంటుంది. మరి జై తన అక్క ఝాన్సీని కలుసుకున్నాడా? అజర్వాల్ ముఠా నుంచి ఝాన్సీ, ఆమె కుటుంబం ఎలా బయట పడింది అనేది చిత్రకథ. అక్కా తమ్ముడి కథతో ముడిపడిన ఓ యాక్షన్ అడ్వెంచర్ సినిమా ఇది. అయితే ఆ బంధం చుట్టూ అల్లుకున్న భావోద్వేగాలు.. అడవిలో హీరో చేసే సాహసాలు రెండూ మెప్పించలేదు. భోపాల్, వైజాగ్ తదితర ప్రదేశాల్లో గతంలో జరిగిన గ్యాస్ లీక్ సంఘటనల్ని గుర్తు చేస్తూ ఆసక్తికరంగానే దర్శకుడు సినిమాని మొదలుపెట్టాడు. ముఖ్యంగా విలన్ పరిచయ సన్నివేశాలు సినిమాలో మరింతగా లీనం చేస్తాయి. ఆ తర్వాత అక్కాతమ్ముళ్లు ఒకరికొకరు దూరమైన తీరు, కుటుంబ నేపథ్యంలోని ఆ సన్నివేశాలు భావోద్వేగాలపై అంచనాల్ని పెంచుతాయి. హీరో అడవి బాట పట్టేవరకూ సినిమా ట్రాక్‌లోనే వెళ్తుంది. ఆ తర్వాత నుంచే గాడి తప్పింది. అడవిలో పాత్రలు చేసే ఆర్తనాదాలు తప్ప, మరే ఇతర భావోద్వేగం ప్రేక్షకుడి హృదయాన్ని తాకవు. తొలి అరగంట తర్వాత సినిమా పూర్తిగా యాక్షన్ అడ్వెంచర్‌గా మలుపు తీసుకుంటుంది. ఝాన్సీకి, ఆమె కుటుంబానికీ రక్షణగా ఉంటూ, వాళ్లని అంబర గొడుగుని దాటించే బాధ్యత హీరోది. 'ఖైదీ' సినిమాని గుర్తుచేసే సందర్భం అది. అలాంటప్పుడు యాక్షన్ డిజైన్ థ్రిల్లింగ్‌గా ఉండాలి. హీరో చేసే సాహసాలు కట్టిపడేయాలి. కానీ, ఈ సినిమాలో అలాంటిదేమీ జరగదు. హీరోయిన్ సప్తమి గౌడ చుట్టూ మలిచిన సన్నివేశాలు కథా గమనాన్ని దెబ్బతీశాయి. కథానాయకుడి పాత్రని మరింత బలహీనంగా మార్చేశాయి.



# గ్రామీణ నేపథ్యంలో సాగే ..ఉప్పు కప్పురంబు




ఒకవైపు సినిమాలు చేస్తునే మరోవైపు ఓటీటీలకు ఒకే చెబుతుంది నటి కీర్తి సురేష్. ఇప్పటికే అక్క అనే వెబ్ సిరీస్ చేస్తున్న ఈ అమ్మడు మరోవైపు ఉప్పు కప్పురంబు అంటూ ఒక ఓటీటీ సినిమా చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ చిత్రం నేరుగా ఈరోజు ప్రేక్షకుల ముందుకు రాగా ఈ చిత్రానికి ఐవీ శశి దర్శకత్వం వహించాడు. నటుడు సుహాస్ కీలక పాత్రలో నటించాడు. సినిమా కథ మొత్తం చిట్టి జయపురం అనే ఊరి చుట్టూ తిరుగుతుంది. తన తండ్రి మరణంతో చిట్టి జయపురం ఊరి పెద్దగా బాధ్యతలు తీసుకుంటుంది అపూర్వ (కీర్తి సురేశ్). అయితే అపూర్వకి ఇది సంతోషం ఇచ్చేలోపే ఊరికి విచిత్రమైన సమస్య వస్తుంది. ఊరిలో శ్మశానం కొరత ఎదురవుతుంది. ఆ ఊరిలో మొదటగా చనిపోయిన నలుగురికి మాత్రమే శ్మశానంలో చోటు ఉంటుంది. దీంతో ఈ విషయాన్ని ఊరి పెద్ద అయిన అపూర్వ ముందుకు తీసుకువెళతాడు కాటికాపరి చిన్న (సుహస్). ఈ విషయం తెలిసిన అపూర్వ ఊరి కోసం ఏం చేసింది. అపూర్వకి కాటికాపరి చిన్న ఎలా సహాయపడ్డాడు. శ్మశానం సమస్య ల్లో ఎలాంటి చిచ్చు పెట్టిందనేది ఈ సినిమా కథ. యువ దర్శకులు ఈ మధ్య కొత్త కొత్త కథలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలాంటి మరో కొత్త కథనే ఈ చిత్రం. చనిపోయిన తర్వాత శ్మశానం కొరత అనే సామాజిక సమస్యను వినోదంతో మేళవించి తెరకెక్కించే ప్రయత్నంలో దర్శకుడు ఐవీ శశి కొంతవరకు సఫలమయ్యారు. కీర్తి విషయానికి వస్తే.. ఇప్పటివరకు గ్లామర్, డీ-గ్లామర్ పాత్రలతో ఆకట్టుకున్న ఈ భామ చాలా రోజుల తర్వాత ప్రత్యేకమైన పాత్రలో నటించింది. అపూర్వ అనే గ్రామ పెద్దగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమెకు శ్మశానం సమస్య ఎదురవ్వడం. ఈ సమస్యను తాత్కాలికంగా పరిష్కరించా మని అనుకునేలోపు నలుగురు చనిపోవడంతో అది మరింత తీవ్రమవ్వడం ఆసక్తికరంగా సాగుతుంది. అలాగే ఈ సినిమాలో దర్శకుడు శ్మశానం చుట్టూ ఉన్న సమస్యలు, వాటి పరిష్కారాలను చూపించారు.కీర్తి సురేష్ గ్రామ పెద్దగా బాగా నటించినప్పటికీ, ఆమె పాత్రలో కొన్ని తికమక పెట్టే సన్నివేశాలున్నాయి. ఒక సీన్‌లో అమాయకంగా కనిపించిన కీర్తి, మరో సీన్‌లో చాలా తెలివైన అమ్మాయిగా వ్యవహరించడం లాజికల్‌గా అనిపించదు. కొన్ని సీన్లలో ఆమె అతిగా స్పందించినట్లు కూడా అనిపిస్తుంది. అయితే కీర్తి నటన మాత్రం చాలా బాగుంది. సుహాస్ పాత్ర చాలా స్థిరంగా, ఎక్కడా తడబాటు లేకుండా ఉంటుంది. సినిమా మొత్తం ఎక్కువగా సుహాస్, కీర్తిల మధ్యే సాగుతుంది. కథలో అక్కడక్కడా చిన్న లోటుపాట్లు ఉన్నప్పటికీ, ఈ సినిమా ప్రేక్షకులను ఆలోచింపజేస్తుంది.


# హరిహర వీరమల్లు ట్రైలర్ అదుర్స్




## 24 గంటల్లో 48 మిలియన్ల వ్యూస్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ మూవీ జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ మూవీ ట్రైలర్ విడుదల కాగా, ప్రేక్షకుల నుంచి అపూర్వ స్పందన లభించింది. కేవలం 24 గంటల్లోనే తెలుగు ట్రైలర్‌కు 48 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ఇది ఆల్‌టైమ్ రికార్డుగా నిలిచింది. అంతేకాదు, అన్ని భాషల్లో కలిపి ట్రైలర్‌కు 61.7 మిలియన్ల వ్యూస్ వచ్చాయని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. గణాంకాల నేపథ్యంలో చిత్ర బృందం ఒక ఆసక్తికర కామెంట్ చేసింది. 'ఇది సాధారణ రికార్డ్ కాదు, భవిష్యత్తులో వచ్చే సినిమాలన్నింటికీ ఇది ఒక హెచ్చరిక. అంటూ రాసుకొచ్చారు. మరోవైపు ఇది పుష్ప2 రికార్డ్ కూడా బ్రేక్ చేసిందని అంటున్నారు. ఇప్పటి వరకు సౌత్ ఇండియాలో విడుదలైన 24 గంటలలో 44.67 మిలియన్ వ్యూస్ సాధించిన పుష్ప 2 సాధించింది. ఇప్పుడు దానిని హరిహర వీరమల్లు బ్రేక్ చేసింది. కేవలం 23 గంటల్లోనే 47 మిలియన్స్ వ్యూస్ సాధించి పుష్ప2 రికార్డ్ బ్రేక్ చేసిందని అంటున్నారు. ఈ రికార్డులతో పవన్ అభిమానుల ఆనందం అంతా ఇంతా కాదు.

# అనుష్క ఘాటీ మూవీ విడుదలకు సమస్యలు




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే సూచనలు మళ్లీ కనిపిస్తున్నాయి. గతంలో 'వేదం' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యువీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని మొదట ఏప్రిల్ 18న విడుదల చేయడానికి సన్నాహాలు చేశారు. కానీ షూటింగ్ ఆలస్యం కావడంతో విడుదల వాయిదా పడింది. ఆ తర్వాత, మేకర్స్ అధికారికంగా జులై 11న సినిమాను విడుదల చేస్తామని ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే షూటింగ్ కూడా పూర్తి చేశారు. అయితే, తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో, 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే అవకాశం ఉందని.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుందని యూనిట్ వర్గాలు వెల్లడించాయి. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కొత్త విడుదల తేదీగా ఆగస్టు 27ను నిర్మాతలు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**